APBIL/26/A4072.

# గోదావరి భవిష్యత్ వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 88 | ఆగస్టు 19 బుధవారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## 103 ఏళ్ల వృద్ధురాలి గొప్ప మనసు.. వరద బాధితులకు భారీ సాయం

అస్సాంలోని సోనిత్‌పూర్ జిల్లాకు చెందిన 103 ఏళ్ల కనకలతా దాస్ మానవత్వాన్ని చాటుకున్నారు. వరదలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలకు తన జీవితకాలంలో దాచుకున్న పొదుపు మొత్తాన్ని ఆర్థిక సాయంగా అందించారు. ఇటీవల వచ్చిన వరదల కారణంగా శివసాగర్ జిల్లాలోని అమ్గురి గార్డెన్ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న ఆమె, వారికి తన వంతు సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే శివసాగర్ జిల్లా కమిషనర్ కార్యాలయానికి వెళ్లిన కనకలతా దాస్.. వరద బాధితులైన 77 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.2,000 చొప్పున మొత్తం రూ.1.54 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఈ డబ్బును ఆమె చాలా ఏళ్లుగా దాచుకున్న తన సొంత పొదుపు నుంచే ఇచ్చారు. 103 ఏళ్ల వృద్ధురాలు చేసిన ఈ సాయం అక్కడి అధికారులను కూడా కదిలించింది. డిప్యూటీ కమిషనర్ మృదుల్ యాదవ్ ఆమె నుంచి విరాళాన్ని స్వీకరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆమె ఆశీర్వాదం తీసుకున్నారు. కనకలతా దాస్ చేసిన ఈ మంచి పని ఇప్పుడు అందరి ప్రశంసలు అందుకుంటోంది. వయసుతో సంబంధం లేకుండా అవసరంలో ఉన్నవారికి సాయం చేయాలనే మానవత్వానికి ఆమె ఆదర్శంగా నిలిచారని పలువురు కొనియాడుతున్నారు. తన జీవితకాలంలో ఎంతో కష్టపడి దాచుకున్న పొదుపు మొత్తాన్ని సైతం వరద బాధితుల కోసం అందించి.. కనకలతా దాస్ సేవాభావం, దాతృత్వం, మానవత్వానికి ఆదర్శంగా నిలిచారు.

## పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు ఊరట.. సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు

జైలు శిక్ష అనుభవిస్తున్న పాక్ మాజీ ప్రధాని, పీటీఐ అధినేత ఇమ్రాన్ ఖాన్‌కు తాజాగా భారీ ఊరట దక్కింది. అనారోగ్యంతో బాధపడుతున్న ఖాన్‌ను ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించాలని పాక్ సుప్రీం కోర్టు తాజాగా ఆదేశించింది. 48 గంటల్లోపు ఆయనను ఆసుపత్రిలో చేర్పించాలని స్పష్టం చేసింది. ఖాన్ ఆరోగ్యంపై దృష్టి సారించేందుకు త్వరలో ఓ మెడికల్ బోర్డు కూడా ఏర్పాటు కానుందని తెలిపింది. ఈ బోర్డులో ఖాన్ వ్యక్తిగత వైద్యుడితో పాటు ఆయన సోదరి డా. ఉజ్మాఖాన్ కూడా సభ్యులుగా ఉంటారని తెలిపింది. అయితే, ఇమ్రాన్ ఖాన్ ఆసుపత్రిలో ఉన్న సమయంలో వైద్య రికార్డులను బహిరంగ పరిచి రాజకీయ వివాదాలను రెచ్చగొట్టొద్దని ఆయన తరఫు లాయర్లకు స్పష్టం చేసింది. ఇమ్రాన్ ఖాన్‌ను వారానికి ఒకసారి తన కుటుంబసభ్యులను కలిసేందుకు అనుమతించాలని కూడా ప్రభుత్వానికి స్పష్టం చేసింది.

## పాకిస్తాన్‌కు చుక్కలే..

### హిందూ మహాసముద్రంలో భారత్ డేగకన్ను!




భారత్ తన సముద్ర భద్రతను మరింత పటిష్టం చేసేందుకు కీలక అడుగు వేసింది. హిందూ మహాసముద్ర ప్రాంతంలో చైనా, పాకిస్తాన్ సహా ఇతర దేశాల వ్యూహాత్మక కదలికలపై నిరంతర నిఘా పెట్టేందుకు అత్యాధునిక డ్రోన్లను రంగంలోకి దించుతోంది. ఇందులో భాగంగా అమెరికాకు చెందిన జనరల్ అటామిక్స్ సంస్థ నుంచి రెండు ఎంక్యూ-9బీ సీ గార్డియన్ డ్రోన్లను లీజుకు తీసుకునేందుకు రూ.1,943 కోట్ల విలువైన ఒప్పందానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఎందుకింత కీలకం? సముద్ర మార్గాల భద్రత ప్రస్తుతం భారత్‌కు అత్యంత కీలకంగా మారింది. ముఖ్యంగా హిందూ మహాసముద్రంలో చైనా నౌకాదళ కార్యకలాపాలు పెరగడం.. పాకిస్తాన్ సముద్ర పరిధిలో వ్యూహాత్మక కదలికలు కొనసాగుతున్న నేపథ్యంలో సముద్రంపై నిరంతర నిఘా అవసరం మరింత పెరిగింది. ఇలాంటి సమయంలో ఎంక్యూ-9బీ సీ గార్డియన్ డ్రోన్లు భారత నౌకాదళానికి అదనపు నిఘా శక్తిగా మారనున్నాయి. సముద్రంలో అనుమానాస్పద నౌకల కదలికలు, వ్యూహాత్మక ప్రాంతాల్లో జరుగుతున్న కార్యకలాపాలు, ఇతర భద్రతా పరిణామాలను సుదూరం నుంచే గుర్తించేందుకు ఇవి ఉపయోగపడతాయి. 30 గంటలకు పైగా గాల్లోనే.. ఎంక్యూ-9బీ డ్రోన్ల ప్రధాన ప్రత్యేకత వాటి దీర్ఘకాలిక ఎండ్యూరెన్స్. ఒక్కసారి గాల్లోకి ఎగిరిన తర్వాత 30 గంటలకు పైగా నిరంతరంగా నిఘా నిర్వహించగల సామర్థ్యం వీటికి ఉంది. దాదాపు 40,000 అడుగులకు పైగా ఎత్తులో ప్రయాణిస్తూ విస్తారమైన సముద్ర ప్రాంతాన్ని పర్యవేక్షించగలవు. అంటే ఒక చిన్న ప్రాంతాన్ని మాత్రమే కాకుండా చాలా దూరం వరకు విస్తరించిన సముద్ర మార్గాలపై సుదీర్ఘకాలం నిఘా కొనసాగించే అవకాశం ఉంటుంది. దీంతో నౌకాదళానికి వచ్చే సమాచారంలో వేగం, పరిధి రెండూ పెరగనున్నాయి ఈ డ్రోన్లలో మరో కీలక సామర్థ్యం యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ మిషన్లకు అనుగుణంగా వాటిని అమర్చుకునే అవకాశం ఉండటం. అవసరాన్ని బట్టి అత్యాధునిక సెన్సర్లు, నిఘా పరికరాలను ఉపయోగించి సముద్రంలో దాగి కదిలే జలాంతర్గాములను గుర్తించే కార్యకలాపాలకు వీటిని వినియోగించవచ్చు. ఇది భారత నౌకాదళానికి వ్యూహాత్మకంగా ఎంతో కీలకమైన సామర్థ్యం. ముఖ్యంగా హిందూ మహాసముద్రంలో ఏదైనా అనుమానాస్పద సబ్‌మెరైన్ కదలికలను ముందుగానే గుర్తించడం ద్వారా సముద్ర భద్రతా వ్యవస్థను మరింత అప్రమత్తం చేయవచ్చు. ఈ ఒప్పందంలోని అసలు వ్యూహం కనిపిస్తోంది. భారత్ ఇప్పటికే పెద్ద స్థాయిలో ఎంక్యూ-9బీ డ్రోన్లను కొనుగోలు చేసే ప్రక్రియలో ఉంది. సుమారు 3 బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో 31 ఎంక్యూ-9బీ డ్రోన్లను అమెరికా నుంచి కొనుగోలు చేసే ప్రతిపాదన ముందుకు వెళ్లింది. అయితే ఆ భారీ కొనుగోలు పూర్తయ్యేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉంది. ఈలోగా తక్షణ నిఘా అవసరాలను తీర్చేందుకు రెండు డ్రోన్లను లీజు పద్ధతిలో తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అంటే ఇది కేవలం మరో రక్షణ కొనుగోలు కాదు. భవిష్యత్తులో భారీ స్థాయిలో డ్రోన్లను భారత నౌకాదళంలోకి తీసుకొచ్చే ముందు తక్షణ అవసరాలకు ఉపయోగపడే మధ్యంతర వ్యూహంగా దీనిని చూడవచ్చు. పాకిస్తాన్‌కు అసలు సవాలు ఇక్కడే.. సముద్రంలో ఏం జరుగుతుందో ముందుగానే తెలుసుకోవడం ఆధునిక యుద్ధంలో కీలకమైన అంశం. ఈ విషయంలో నిఘా సామర్థ్యం పెరగడం అంటే ప్రత్యర్థి కదలికలపై భారత్‌కు మరింత సమాచారం అందుబాటులోకి రావడం... ప్రత్యేకించి పాకిస్తాన్ సముద్ర పరిధి, అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రంలోని కీలక ప్రాంతాలపై భారత నిఘా వ్యవస్థ బలోపేతం కావడం ఆ దేశానికి వ్యూహాత్మకంగా సవాలుగా మారే అవకాశం ఉంది. అయితే ఈ డ్రోన్లను కేవలం పాకిస్తాన్‌ను లక్ష్యంగా చేసుకుని తీసుకుంటున్నట్లు చెప్పడం కంటే మొత్తం హిందూ మహాసముద్ర ప్రాంతంలో భారత సముద్ర నిఘా సామర్థ్యాన్ని పెంచే చర్యగా చూడటం సముచితం. సముద్ర భద్రతలో కొత్త అధ్యాయం భారత్ ఇప్పటికే భూభాగం, గగనతలం, సముద్రం.. మూడు రంగాల్లోనూ నిఘా సామర్థ్యాలను పెంచుతోంది. ఎంక్యూ-9బీ సీ గార్డియన్ వంటి దీర్ఘకాలిక నిఘా డ్రోన్ల చేరికతో భారత నౌకాదళానికి సముద్రంపై మరింత విస్తృతమైన 'రియల్ టైమ్' పరిస్థితుల అవగాహన లభించనుంది. రూ.1,943 కోట్ల లీజ్ ఒప్పందంతో ప్రారంభమైన ఈ అడుగు.. రాబోయే రోజుల్లో 31 భారీ డ్రోన్ల కొనుగోలు ద్వారా మరింత పెద్ద రక్షణ సామర్థ్యంగా మారే అవకాశం ఉంది. మొత్తంగా చూస్తే, హిందూ మహాసముద్రంలో భారత నిఘా వలయం మరింత బలపడనుంది. ప్రత్యర్థుల కదలికలను ముందుగానే పసిగట్టే సామర్థ్యమే ఈ వ్యూహంలో అసలు బలం.

## అదే జరిగితే.. జిల్లాకు చంద్రబాబు పేరు!



టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నాలుగు మాసాల కిందట రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. ఆయా జిల్లాల ఏర్పాటుకు సుదీర్ఘ కసరత్తు చేసిన ప్రభుత్వం..అన్ని వర్గాల ప్రజలనుంచి అభిప్రాయాలు సేకరించింది. ఈ క్రమంలోనే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మారుమూల ప్రాంతంగా ఉన్న మార్కాపురాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేసింది. అలానే..గిరిజనులకు కేటాయించిన పోలవరం ప్రాంతాన్ని కూడా ప్రత్యేక జిల్లాగా నిర్దేశించింది. వాస్తవానికి ఈ రెండు జిల్లాల్లో మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయాలన్నది వైసీపీ హయాంలోనే ఇక్కడి ప్రజల డిమాండ్. వైసీపీ హయాంలో 13 జిల్లాలను పార్లమెంటు సెగ్మెంట్ల వారీగా 26 జిల్లాలుగా(వాస్తవానికి 25 పార్లమెంటు స్థానాలే ఉన్నాయి. కానీ, అరకు పార్లమెంటు పరిధి పెద్దది కావడంతో దీనిని రెండు జిల్లాలుగా విభజించారు.) ఏర్పాటు చేశారు. ఈ సమయంలోనే తమ ప్రాంతాన్ని మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేయాలని ఇక్కడి ప్రజలు ఉద్యమించారు. కానీ, వైసీపీ పక్కన పెట్టింది. ఈ నేపథ్యంలో 2024 ఎన్నికలకు ముందు ప్రజల వద్దకు వెళ్లిన చంద్రబాబు.. తాము అధికారంలోకి వస్తే.. మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హామీని నిలబెట్టుకున్నారు. మార్కాపురం జిల్లా పరిధి విషయానికి వస్తే..మార్కాపురంలోని 15 మండలాలు, కనిగిరిలోని 6 మండలాలను కలిపి ఏర్పాటు చేశారు. అలానే.. 3 మున్సిపాలిటీలు (మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి), 1 నగర పంచాయతీ (పొదిలి) కూడా దీనిలో భాగంగా ఉన్నాయి. ఇక, 406 గ్రామ పంచాయతీలు కూడా ఈ జిల్లాలో కలిసిపోయాయి. సరిహద్దుల విషయానికి వస్తే.. తూర్పున పల్నాడు, ప్రకాశం జిల్లాలు; పశ్చిమాన నంద్యాల జిల్లా, ఉత్తరాన తెలంగాణలోని నాగర్‌కర్నూల్ జిల్లా, దక్షిణాన వైఎస్సార్ కడప, నెల్లూరు జిల్లాలు సరిహద్దులుగా ఉన్నాయి. ఇక, తాజాగా మార్కాపురం జిల్లా ప్రజలు తమ జిల్లా పేరును మార్చాలని కోరుతున్నట్టు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. మార్కపురం జిల్లాను.. -చంద్రన్న మార్కాపురం జిల్లా-గా మార్చాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నట్టు ఆయన ఏకంగా అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడికి వినతి పత్రం ఇచ్చారు.

# పురందేశ్వరికి కీలక పదవి వెనుక

## మోదీ మార్క్ లెక్కలు..!!



ఏపీ కేంద్రంగా బీజేపీ కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. తాజాగా ప్రకటించిన పార్టీ జాతీయ కమిటీ లో ఏపీకి ప్రాధాన్యత పెరిగింది. పురందేశ్వరికి ఏకంగా పార్టీ జాతీయ ఉపాధ్యక్ష పదవి కట్టబెట్టారు. రాం మాధవ్ కు కీలక బాధ్యతలు అప్పగించారు. ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉన్న వేళ.. తెలంగాణ నేతలకు ఎలాంటి పదవులు లేకుండా.. ఏపీకి పెరిగిన ప్రాధాన్యత పైన ఇప్పుడు కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. మోదీ మార్క్ రాజకీయం పై చర్చ మొదలైంది. మోదీ 4.0 లక్ష్యంగా బీజేపీ కొత్త వ్యూహాలతో సిద్ధం అవుతోంది. దక్షిణాది పైన ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. అందులో భాగంగా ముందుగా బీజేపీ నూతన జాతీయ కార్యవర్గం ప్రకటించారు. అందు లో దక్షిణాదిలో తెలంగాణ మినహా అన్ని రాష్ట్రాలకు ప్రాధాన్యత దక్కింది. ప్రత్యేకంగా ఏపీ నుంచి రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి స్థానం సంపాదించారు. అదేవిధంగా ఏపీకే చెందినా.. ఢిల్లీ కేంద్రంగా పార్టీ వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న సీనియర్ నేత, ఆర్ఎస్ఎస్ ప్రముఖుడు రాంమాధవ్ సైతం ఉపాధ్యక్షుడిగా

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు..

ఎంపికయ్యారు. ఇదేసమయంలో బీజేపీ జాయింట్ కోఆర్డినేటర్ గా విష్ణువర్ధన్ రెడ్డిని నియమించారు. దీంతో ఏపీ విషయంలో బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోందని అంటున్నారు. ఇప్పటికే ఏపీలో పొత్తులు ఉన్నా.. పార్టీ సొంతంగా ఎదగటం పైనే ముఖ్య నేతలు ఫోకస్ చేసారు. పొత్తులో ఉన్న సమయంలోనే పార్టీ బలోపేతం చేయాలని భావిస్తున్నారు పదవుల నుంచి అవుట్, మోదీ కేబినెట్ లో ఆ ఇద్దరికీ ఎంట్రీ..!! ఏపీ కేంద్రంగా బీజేపీ కొత్త లెక్కలు అందులో భాగంగానే ఏపీ నుంచి ఎంపిక చేసిన రాజ్యసభ సభ్యుల.. ఎమ్మెల్సీల విషయంలోనూ తొలి నుంచి పని చేసిన వారికే ప్రాధాన్యత ఇచ్చారు. ఇక.. పురందేశ్వరి బీజేపీ లో చేరిన తరువాత కీలక బాధ్యతలు నిర్వహించారు. కేంద్ర మంత్రి అవుతారని భావిస్తున్న వేళ.. పార్టీ ఉపాధ్యక్షురాలి గా బాధ్యతలు కేటాయించారు. దీని ద్వారా ఏపీలో భవిష్యత్ రాజకీయాల్లో భాగంగా బీజేపీ పక్కా వ్యూహాత్మకంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు స్పష్టం అవుతోంది. ఏపీలో సామాజిక సమీకరణాలు.. ఇతర పార్టీల బలాలను పరిగణలోకి తీసుకొని అడుగులు వేస్తోంది. ఎన్టీఆర్ కుమార్తెకు బీజేపీలో కీలక బాధ్యతలు ఇవ్వటం తో పాటుగా.. పార్టీ నేతలకు తాజాగా చేస్తున్న దిశా నిర్దేశంతో రాష్ట్రంలో బీజేపీ ఆలోచన ఏంటనేది క్లియర్ గానే ఉంది. దక్షిణాది పైన మోదీ – షా ద్వయం ప్రత్యేక వ్యూహాల అమలుతో ముందుకు వెళ్తున్నారు. దీంతో.. ఇప్పుడు ఏపీ కేంద్రంగా తమ మార్క్ రాజకీయం చేస్తున్న ఈ ఇద్దరి ఆలోచనల పైన పొలిటికల్ సర్కిల్స్ లో ఆసక్తి కర చర్చ సాగుతోంది.

# కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు..



అమరావతి: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జన్మదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని దేవుడిని ప్రార్థించారు. అపారమైన శక్తితో దేశ ప్రగతిని ఆమె ముందుకు నడిపించాలని ఆకాంక్షించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా చంద్రబాబు, లోకేశ్ పోస్టు పెట్టారు.

సీఎం చంద్రబాబు ఎక్స్ పోస్టు.. 'గౌరవనీయ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఆయురారోగ్యాలతో సంతోషంగా నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటున్నాను. దేశ ప్రగతికి మీరు అదే అంకితభావం, అవిశ్రాంత శక్తితో మార్గనిర్దేశం చేస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఏపీ కేబినెట్ భేటీ.. స్థానిక సంస్థల ఎన్నికలపై పలు కీలక నిర్ణయాలు



అమరావతి, ఆగస్టు18: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం వెలగపూడి సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అవి.. కేంద్రం నుంచి స్థానిక సంస్థలకు రావాల్సిన నిధులను పొందేందుకు పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలను అత్యవసరంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. చట్టంలోని నిబంధనల ప్రకారం బీసీ రిజర్వేషన్లతోనే పట్టణ స్థానిక సంస్థలు, గ్రామీణ స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. గ్రామీణ స్థానిక సంస్థలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పనకు ఆమోదం తెలిపింది. ఏపీ పంచాయితీరాజ్ చట్టం-1994కు అనుగుణంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు నిర్ణయం తీసుకుంది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు ఉండబోదని స్పష్టం చేసింది. ప్రస్తుతం అమల్లో ఉన్న రిజర్వేషన్లు యథాతథంగా కొనసాగుతాయని వెల్లడించింది. బీసీ రిజర్వేషన్లకు కోసం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని కేబినెట్ దృష్టికి ఉన్నతాధికారులు వెల్లడించారు. పట్టణ ప్రాంతాల్లోని స్థానిక సంస్థల్లో ప్రత్యక్ష ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకుంది. నగర, పట్టణ, నగర పంచాయితీల్లోని మేయర్, చైర్మన్ల ఎన్నిక ఇకపై ప్రత్యక్ష పద్ధతిలో చేపట్టాలని నిర్ణయించింది. ఇప్పటి వరకూ ఉన్న 13 జిల్లా పరిషత్‌ల సంఖ్యను 28కి పెంచాలని నిర్ణయం తీసుకుంది. జిల్లాల విభజనకు అనుగుణంగా జెడ్పీలను ఏర్పాటు చేసేలా కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించింది.

# స్వాతంత్ర్య వేడుకల్లో త్రిషకు విజయ్ సెల్యూట్.. డీఎంకే పత్రిక విమర్శలు..

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, నటి త్రిష మరోసారి వార్తల్లో నిలిచారు. ఆగస్టు 15న చెన్నైలోని ఫోర్ట్ సెయింట్ జార్జ్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో త్రిష ముందు వరుసలో కూర్చోవడం, ఆమెకు విజయ్ సెల్యూట్ చేయడం చర్చనీయాంశంగా మారాయి. తాజాగా డీఎంకే అధికార పత్రిక 'మురసోలి' తన సంపాదకీయంలో ఈ అంశంపై విజయ్‌ను తీవ్రంగా విమర్శించింది స్వాతంత్ర్య వేడుకల్లో విజయ్ తల్లిదండ్రుల పక్కన, ముందు వరుసలో త్రిష కూర్చున్నారు. విజయ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అధికారిక కార్యక్రమాలను పరిశీలిస్తున్న సమయంలో త్రిష ఆయనకు సెల్యూట్ చేశారు. విజయ్ కూడా ముందు వరుసలో ఉన్న త్రిషకు అభివాదం చేస్తూ సెల్యూట్ చేశారు. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ ఘటనను ప్రస్తావిస్తూ విజయ్ తీరును 'మురసోలి' తీవ్రంగా తప్పుబట్టింది ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో ఓ నటిని ముందు వరుసలో కూర్చోబెట్టి, ఆమెకు పలుమార్లు సెల్యూట్ చేయడం సముచితం కాదంటూ విమర్శించింది . విజయ్ చర్యను సిగ్గుచేటుగా అభివర్ణించింది. 'స్వాతంత్ర్య దినోత్సవం నాడు ముఖ్యమంత్రి విజయ్ హుందాతనం గాలిలో కలిసిపోయింది. ఏమాత్రం సిగ్గు, సంకోచం లేకుండా ఆయన ఒక నటిని ముందు వరుసలో కూర్చోబెట్టారు. పదేపదే ఒకరికొకరు వందనాలు




చేసుకున్నారు. ఆయనకు ఓటు వేసిన వారు సైతం ఈ దృశ్యాన్ని జీర్ణించుకోలేకపోయారు' అని 'మురసోలి' పేర్కొంది.

## షాకింగ్.. మనిషిని ఉద్యోగంలోంచి తీసేసిన ఏఐ మేనేజర్..




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రభావం ఇప్పటివరకు కేవలం కోడింగ్, కంటెంట్ తయారీ, డేటా అనలిటిక్స్ లేదా కస్టమర్ కేర్ సేవలకు మాత్రమే పరిమితమైందని భావిస్తే పొరపాటే. మనుషులు చేసే సంక్లిష్టమైన పనులను క్షణాల్లో పూర్తి చేస్తున్న ఏఐ.. ఇప్పుడు ఏకంగా కంపెనీల్లో మేనేజ్‌మెంట్ బాధ్యతలను స్వీకరిస్తూ సంచలన నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా ఒక మానవ ఉద్యోగిని ఏఐ మేనేజర్ ఉద్యోగం నుంచి తొలగించిన ఘటన టెక్నాలజీ ప్రపంచంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో వేదికగా పనిచేస్తున్న 'అండన్ ల్యాబ్స్' అనే ప్రముఖ పరిశోధనా సంస్థ 'అండోన్ మార్కెట్' పేరుతో ఓ ప్రయోగాత్మక రిటైల్ స్టోర్‌ను ప్రారంభించింది. ఈ స్టోర్ రోజువారీ నిర్వహణతో పాటు ఉద్యోగుల పనితీరు పర్యవేక్షణ బాధ్యతలను 'లూనా' అనే ఏఐ మేనేజర్‌కు అప్పగించారు. ప్రముఖ ఏఐ సంస్థ ఆంత్రోపిక్ డెవలప్ చేసిన 'క్లాడ్' మోడల్ ఆధారంగా ఈ లూనా పనిచేస్తుంది. వరుస లేట్ కమ్స్... చర్యలకు సిద్ధమైన ఏఐ స్టోర్‌లో పనిచేస్తున్న ఒక మానవ ఉద్యోగి హాజరు రికార్డులను లూనా సునిశితంగా పరిశీలించింది. సదరు ఉద్యోగి మొత్తం 23 షిఫ్టుల్లో ఏకంగా 17 షిఫ్టులకు తీవ్ర ఆలస్యంగా హాజరైనట్లు రికార్డుల ద్వారా వ్యక్తమైంది. ప్రారంభంలో ఈ ఆలస్యాన్ని పెద్దగా పరిగణించని లూనా.. కంపెనీ నిర్వాహకులు ఇచ్చిన ఎంప్లాయ్ హ్యాండ్‌బుక్ నిబంధనలను విశ్లేషించింది. సంస్థ నియమావళి ప్రకారం క్రమశిక్షణా రాహిత్యం కింద సదరు ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించి చివరకు అతడిని ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. కంపెనీల్లో మేనేజర్ పాత్రలకూ ముప్పు పెరిగినట్లేనా? ఇప్పటివరకు "ఏఐ వల్ల ఉద్యోగాలు ఊడుతున్నాయి" అనే మాట మాత్రమే విన్నాం. కానీ ఏఐ మేనేజరే ఒక మనిషిని ఉద్యోగంలోంచి తీసివేయడం భవిష్యత్తు కార్పొరేట్ రంగానికి సరికొత్త సవాలుగా మారింది. ఉద్యోగుల పర్యవేక్షణ, నిబంధనల అమలు, పర్ఫార్మెన్స్ రివ్యూ వంటి సంక్లిష్ట నిర్ణయాల్లో ఏఐ పాత్ర వేగంగా పెరుగుతోందనడానికి ఈ ఘటనే నిదర్శనం. మానవ స్పర్శ లేకపోతే ఎలా? ఈ ఘటన ఆధారంగా టెక్ నిపుణులు పలు కీలక ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఏఐ తీసుకునే తీవ్రమైన నిర్ణయాల వెనుక మానవ సమీక్ష ఎంతవరకు అవసరం? ఉద్యోగి ఆలస్యానికి గల వ్యక్తిగత లేదా ఆరోగ్య కారణాలను ఏఐ మానవీయ కోణంలో అర్థం చేసుకోగలదా? డేటా ఆధారంగా యంత్రాలు తీసుకునే నిర్ణయాలు వంద శాతం న్యాయబద్ధంగా ఉంటాయా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశమవుతున్నాయి. భవిష్యత్తులో హెచ్‌ఆర్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఏఐ ఆధిపత్యం మరింత పెరిగే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సాంకేతికత ఎంత వేగంగా విస్తరిస్తున్నా.. నిర్ణయాధికారంలో మానవ విచక్షణ, పర్యవేక్షణ లేకపోతే మరిన్ని వివాదాలు తలెత్తే అవకాశం ఉందనేది విశ్లేషకుల అభిప్రాయం.

## 'ఐబొమ్మ' దెబ్బకు కదిలిన ఇండస్ట్రీ.. సజ్జనార్‌ను కలిసిన స్టార్ హీరోలు



తెలుగు సినిమా పరిశ్రమకు ఏళ్లుగా కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న 'ఐబొమ్మ' పైరసీ వెబ్‌సైట్ అడ్డంకి తొలగిపోయింది. ఈ వెబ్‌సైట్ ప్రధాన సూత్రధారి ఇమ్మడి రవి అరెస్ట్ కావడంతో ఇండస్ట్రీ ఊపిరి పీల్చుకుంది. ఈ కీలక పరిణామం నేపథ్యంలో, సోమవారం నాడు మెగాస్టార్ చిరంజీవి, కింగ్ నాగార్జున, అగ్ర నిర్మాత దిల్ రాజు.. హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ బీసీ సజ్జనార్‌తో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో 'ఐబొమ్మ' అంశంపైనే ప్రధానంగా చర్చ జరిగింది. అనంతరం సీపీ సజ్జనార్ మీడియా సమావేశం నిర్వహించి సంచలన విషయాలు బయటపెట్టారు. "పైరసీ అనేది దేశవ్యాప్త సమస్య. దీనివల్ల సినీ పరిశ్రమకు వేల కోట్ల నష్టం వాటిల్లింది. ఎంతో శ్రమించి ప్రధాన సూత్రధారి ఇమ్మడి రవిని ఎట్టకేలకు పట్టుకున్నాం" అని సజ్జనార్ వెల్లడించారు. ాశ్రీంశీ =ఝుస – రాశి ఖన్నా స్టన్నింగ్ లుక్స్.. సోషల్ మీడియాలో క్రేజీ ఫొటోలు ట్రెండ్! ఇమ్మడి రవి కార్యకలాపాల గురించి సీపీ సజ్జనార్ వివరిస్తూ, "రవి కేవలం టాలీవుడ్ మాత్రమే కాదు, బాలీవుడ్‌కు చెందిన సినిమాలను పైరసీ చేశాడు. అతని నుంచి 3 కోట్ల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నాం" అని తెలిపారు. అంతేకాదు, విచారణలో రవి సుమారు 20 కోట్ల వరకు సంపాదించినట్లు అంగీకరించాడని కూడా సజ్జనార్ చెప్పడం అందరినీ షాక్‌కు గురిచేసింది. ఈ కేసులో మరో భయంకరమైన కోణం కూడా బయటపడింది. ఇమ్మడి రవి వద్ద ఏకంగా 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా ఉందని, ఆ డేటాను డార్క్ వెబ్‌లో అమ్మడం ద్వారా దుర్వినియోగం చేసే ప్రమాదం కూడా ఉండేదని సజ్జనార్ హెచ్చరించారు. పైరసీ ముసుగులోనే రవి, ఎంతో మంది యువకుల ప్రాణాలు తీసిన, కుటుంబాలను నాశనం చేసిన బెట్టింగ్ యాప్స్‌ను కూడా ప్రమోట్ చేసినట్లు ఆయన తెలిపారు. రవి నేర చరిత్ర గురించి వివరిస్తూ, "అతనికి ముందు నుంచే క్రిమినల్ మైండ్ ఉంది. మహారాష్ట్రలో 'ప్రహ్లాద్' పేరుతో నకిలీ డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్ సృష్టించుకున్నాడు" అని అన్నారు. అంతేకాదు, పోలీసులకు దొరకకుండా ఉండేందుకు ఏకంగా కరేబియన్ ఐలాండ్స్ పౌరసత్వం తీసుకున్నాడని, ఫ్రాన్స్, దుబాయ్, థాయిలాండ్ దేశాలు తిరుగుతూ, అమెరికా, నెదర్లాండ్స్‌లో సర్వర్లు పెట్టి ఈ రాకెట్‌ను నడిపించాడని సీపీ వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి మొత్తం 5 కేసులు నమోదు చేశామని, దుద్దెల శివరాజ్, ప్రశాంత్ అనే మరో ఇద్దరిని ఇదివరకే అరెస్ట్ చేశామని సజ్జనార్ తెలిపారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఇంకా పెద్ద రాకెట్ ఉందని, దీనిపై లోతుగా దర్యాప్తు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

# రూరల్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ కు, వైద్య విజ్ఞానంపై అవగాహన సదస్సు




అన్నవరం, (జి ఎస్ బి వార్త), ఆగష్టు - 18 : రూరల్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ కువైద్య, విజ్ఞానంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. తలుపులమ్మ లోవలో రాజ్ కాటేజ్ నందు "శ్రీ సాయి భరద్వాజ్ చెస్ట్ హాస్పిటల్ "ఆధ్వర్యంలో రూరల్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ కు నిర్వహించిన ఈవైద్య విజ్ఞాన అవగాహన సదస్సులో వైద్యశాస్త్రంలోని పలు కీలకాంశాలు తెలియజేసారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ భరద్వాజ్ రూరల్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ కు వర్షాకాలంలో వచ్చే సీజనల్ జ్వరాలు మరియు ఊపిరితిత్తుల సంబంధించిన వ్యాధులు,చర్మ వ్యాధులపై శిక్షణ తరగతులు నిర్వహించారు.శిక్షణ అనంతరం బేసిక్ లైఫ్ సపోర్ట్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పదిలం బెన్నబాబు,నీలాతి ప్రసాద్ లు మాట్లాడుతూ, సంఘ సభ్యులు అందరూ తప్పనిసరిగా సంఘ సమావేశాలకు హాజరై ప్రముఖ వైద్యులు అందించే విజ్ఞానాన్ని స్వీకరించి, నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు.అదే విధంగా ప్రతి సభ్యుడు తమ పరిధిలో మాత్రమే వైద్యము చేయాలని, పరిమితి మించి వైద్యం చేయరాదని, అత్యవసర కేసులు తమకు దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి పంపించాలని,అదేవిధంగా సభ్యులు ఎవరు కూడా తమ పేరు ముందు డాక్టర్ అని, పేరు చివరన ఎటువంటి డిగ్రీలు గాని వ్రాయకూడదని నిభందనలు సూచించారు. అనంతరం రాష్ట్ర మరియు జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.సంఘ రాష్ట్ర అధ్యక్షులుగా పదిలం బెన్నబాబు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నీలాతి ప్రసాద్, రాష్ట్ర కోశాధికారిగా షేక్ ఆశిక్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా లంక గంగాధరం,కాకినాడ జిల్లా అధ్యక్షులుగా చందక దుర్గా శంకర్,ప్రధాన కార్యదర్శిగా దుగ్గిరాల సుబ్రమణ్యం,గౌరవ మహిళా అధ్యక్షురాలిగా సరోజిని,మహిళా అధ్యక్షురాలుగా వి అమ్మాజీ, శంకవరం మండలం అధ్యక్షులుగా పి రమేష్, ఉపాధ్యక్షులుగా చాగంటి అప్పారావు,తొండంగి మండలం అధ్యక్షులుగా ప్రసాద్, ఉపాధ్యక్షులుగా వి ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శిగా మురళి, జగ్గంపేట మండలం ఇన్చార్జిగా తేజో హరీష్ కుమార్,ఉప్పాడ కొత్తపల్లి అధ్యక్షులుగా నాగ సురేష్,ఉపాధ్యక్షులుగా ఎం నాగేశ్వరరావు,ప్రధాన కార్యదర్శిగా అయ్యప్ప స్వామి అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా దండ రవి,ఉపాధ్యక్షులుగా రాందాసు,ప్రధాన కార్యదర్శిగా బావిశెట్టి అప్పన్న దొర,మహిళా అధ్యక్షురాలిగా కీర్తి, బుచ్చయ్యపేట మండలం అధ్యక్షులుగా దండి నూకరాజు, ప్రధాన కార్యదర్శిగా ఆకుల వాసు ఎన్నికయ్యారు.నూతనం గా ఎన్నికైన సభ్యులను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల, రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో 'నషా ముక్త్ భారత్ అభియాన్' డ్రగ్స్ అవగాహన ర్యాలీ




రాజమహేంద్రవరం, ఆగస్టు 18 : విద్యార్థులు మరియు ప్రజల్లో మాదకద్రవ్యాల వల్ల కలిగే హానికర ప్రభావాలపై అవగాహన కల్పించడం, మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో ప్రభుత్వ వైద్య కళాశాల, రాజమహేంద్రవరం మరియు వైద్య విద్యార్థుల హాస్టళ్లలో నషా ముక్త్ భారత్ అభియాన్ జాతీయ ప్రతిజ్ఞా దినోత్సవ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మానసిక వైద్య విభాగం (ఐవజుఖుతీఎవత్ శీట్రూంఎఫ్ట్రఋథ్‌తీఎ) ఆధ్వర్యంలో, కమ్యూనిటీ మెడిసిన్ మరియు పీడియాట్రిక్స్ విభాగాల సహకారంతో, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మరియు అదనపు వైద్య విద్యా సంచాలకులు డా. ఎం.ఎస్. రాజు నాయకత్వం వహించారు. కార్యక్రమంలో ప్రారంభ ప్రసంగం చేసిన మానసిక వైద్య విభాగాధిపతి డా. అన్నపూర్ణ మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే తీవ్రమైన శారీరక, మానసిక, సామాజిక మరియు విద్యాపరమైన దుష్పరిణామాలను వివరించారు. యువతను మాదకద్రవ్య వ్యసనం నుంచి రక్షించేందుకు నివారణ చర్యలు, సమస్యను తొలిదశలో గుర్తించడం, కౌన్సెలింగ్ మరియు సకాలంలో చికిత్స అందించడం ఎంతో అవసరమని ఆమె తెలిపారు. ప్రిన్సిపాల్ డా. ఎం.ఎస్. రాజు మాట్లాడుతూ, యువత దేశానికి బలం మరియు భవిష్యత్తు అని, మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నివారించడంలో విద్యాసంస్థలకు ముఖ్యమైన పాత్ర ఉందని అన్నారు. వైద్య విద్యార్థులు మరియు సిబ్బంది నషా ముక్త్ భారత్ అభియాన్‌కు రాయబారులుగా మారి ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన మరియు మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. వి.వి. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నివారించడానికి సమగ్ర సమాజ ఆధారిత విధానం అవసరమని తెలిపారు. ఆరోగ్య విద్య, మాదక ద్రవ్య వినియోగ సమస్యలను తొలిదశలో గుర్తించడం, కౌన్సెలింగ్, కుటుంబ సహకారం మరియు సమాజ భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని వివరించారు. వైద్య విద్యార్థులు అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, ఆరోగ్యకరమైన మరియు మాదకద్రవ్య రహిత జీవనశైలిని ప్రోత్సహించడంలో ఆదర్శంగా నిలవాలని సూచించారు. డా. బి. శ్రీనివాస్ నాయక్,ప్రొఫెసర్,కమ్యూనిటీ మెడిసిన్ మాట్లాడుతూ, యువతలో మాదకద్రవ్యాల వల్ల కలిగే హానికర పరిణామాలపై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని అన్నారు. భవిష్యత్ వైద్య నిపుణులుగా వైద్య విద్యార్థులకు వ్యక్తులు, కుటుంబాలు మరియు సమాజంలో మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణపై అవగాహన కల్పించడంతో పాటు, వ్యసనానికి గురైన వారికి అవసరమైన సహాయాన్ని అందించే ప్రత్యేక బాధ్యత ఉ ందని తెలిపారు. పీడియాట్రిక్స్ విభాగాధిపతి డా. మోహన్ చంద్రన్ మాట్లాడుతూ, పిల్లలు మరియు కౌమారదశలో ఉన్నవారిలో మాదకద్రవ్యాల వినియోగాన్ని నివారించాల్సిన అవసరాన్ని వివరించారు. చిన్న వయస్సు నుంచే అవగాహన కల్పించడం, కుటుంబ సభ్యుల సహకారం, ఆరోగ్యకరమైన స్నేహ సంబంధాలు మరియు సరైన మార్గదర్శకత్వం యువతను వ్యసనం మరియు దాని దీర్ఘకాలిక పరిణామాల నుంచి రక్షించగలవని తెలిపారు. ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి డా. ఎ. రమేష్ బాబు మాదకద్రవ్యాల దుర్వినియోగంతో సంబంధం ఉన్న వైద్య–న్యాయపరమైన మరియు సామాజిక పరిణామాలను వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలతో పాటు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు ఇతర అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన చట్టపరమైన పరిణామాలపై అవగాహన కలిగి ఉ ండటం ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన 'ఈగిల్' (జుూ+ూజు – జుశ్రీఖవాూత్‌అ ఛ్మీతీఎశీఅఎం +తీశీబజూ టశీతీ ఝఱష జుఅటశీతీఎఎవత్) మరియు ప్రత్యేక విభాగాలు కూడా భాగస్వామ్యమయ్యాయి. 'డ్రగ్స్ వద్దు బ్రో' మరియు '1972' టోల్ ఫ్రీ నెంబర్ పోస్టర్లతో విద్యార్థులు అవగాహన కల్పించారు. నార్కోటిక్స్ పోలీస్ టాస్క్ ఫోర్స్ టీమ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.వి. సూర్య మోహన్ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నియంత్రించడంలో మరియు వాటి వ్యాప్తిని అరికట్టడంలో చట్ట అమలు సంస్థల పాత్రను వివరించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ప్రతికూల సహచరుల ప్రభావానికి లోనుకాకుండా జాగ్రత్త వహించాలని, అలాగే అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ విభాగానికి చెందిన చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ క్రాంతిలాల్ మరియు కౌన్సిలర్ అభిశాలం కూడా కార్యక్రమంలో పాల్గొని, ముఖ్యంగా పిల్లలు, కౌమారదశలో ఉన్నవారు మరియు కుటుంబాల్లో మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నివారించేందుకు సమాజ స్థాయిలో అవగాహన కల్పించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో భాగంగా వైద్య విద్యార్థులు, పారా మెడికల్ విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బందితో నషా ముక్త్ భారత్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రిన్సిపాల్ డా. ఎం.ఎస్. రాజు అధికారికంగా ప్రారంభించారు. విద్యార్థులు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించే ప్లకార్డులను ప్రదర్శిస్తూ, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, భారతదేశాన్ని మాదకద్రవ్య రహిత దేశంగా మార్చాలని నినాదాలు చేశారు. ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కే. వి. శివ ప్రసాద్ వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు, సిబ్బంది, వైద్య విద్యార్థులు మరియు పారా మెడికల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో కార్యక్రమం మరియు అవగాహన ర్యాలీలో చురుకుగా పాల్గొన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నివారించడం విద్యార్థులు, కుటుంబాలు, విద్యాసంస్థలు, ఆరోగ్య నిపుణులు, చట్ట అమలు సంస్థలు మరియు మొత్తం సమాజం యొక్క ఉమ్మడి బాధ్యత అనే బలమైన సందేశంతో కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరూ "నషా ముక్త్ భారత్ -- మాదకద్రవ్య రహిత భారతదేశం" అనే లక్ష్య సాధనకు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

# తొలి స్వాతంత్ర్య రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



గోకవరం ఆగస్టు 18 జి ఎస్ బి వార్త : మంగళవారం రాజమండ్రి రూరల్ మండలం కొంతమూరు గ్రామంలో ఉన్న ప్రజా పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట మంగరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

మొగలాయిలు ఈ దేశాన్ని పరిపాలిస్తున్నటువంటి రోజుల్లో వాళ్ళ దుష్ట పరిపాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి మొగల్ సామ్రాజ్యం గుండెల్లో గుగులు పుట్టించిన ప్రజా పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ,సొంతంగా సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని మొగలుల ఆధీనంలో ఉన్న కోటలను స్వాధీనం చేసుకుని గోల్కొండ కోటపై కాషాయ పతాకం ఎగురవేసిన హిందూ సింహం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ,ఆయన తెలంగాణ ప్రాంతంలో పుట్టిన ఆయన పోరాట పటిమ చూసి ఢిల్లీలో ఉన్న నిరంకుశ మొగలు పాలకులు కలవరపాటుకు గురయ్యారని అటువంటి పోరాటయోధుని కన్నటువంటి గడ్డ మన తెలుగు గడ్డ అని ఆయనను ప్రతి యువకుడు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు

# గణేశ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

## కలెక్టర్ హరీంద్రప్రసాద్



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : సెప్టెంబర్ 14 నుండి నిర్వహించే సంప్రదాయ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అనంతరం చేపట్టే నిమజ్జనం నిర్వాహణ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక ప్రశాంత వాతావరణంలో జరుపుకోవా లని కలెక్టర్ హరీంద్రప్రసాద్ సూచించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ మీటింగ్ హాలులో కాకినాడ జిల్లా నగర గణేశ ఉత్సవ సమితి ప్రతినిధులతో సమావేశమయ్యా రు. జిల్లా అడిషనల్ ఎస్పి ఎమ్ కిషోర్ కుమార్ డి ఆర్ ఓ తిప్పే నాయక్ ఆర్ డి ఒ మల్లిబాబు, కమీషనర్ ఎన్ వి వి సత్యనారాయణ, పెద్దాపురం పిఠాపురం తుని సామర్లకోట ఏలేశ్వరం గొల్ల ప్రోలు కమీషనర్లు డి ఎస్ పి ట్రాన్స్ కో ఎండోమెంట్స్ అగ్ని మాపక ఫిషరీస్ పోర్టుఆర్ అండ్ బి ట్రాఫిక్ పోలీస్ జి జి హెచ్ ట్రాన్స్ కో డి అండ్ ఎమ్ ఒ విద్య అటవీ దేవాదాయ శాఖ పొల్యూషన్ శాఖ అధికారులు వన్ టౌన్ సి ఐ తుని సి ఐ పాల్గొన్నారు. జిల్లాలోని కాకినాడ సిటీలో జగన్నాథపురం రెండు వంతెనల నడుమ వున్న ఉప్పుటేరు వినాయకసాగర్ రూరల్ సూర్యారావు పేట సముద్ర తీరం తుని వద్ద పంపా నది పిఠాపురం వద్ద ఉప్పాడ కోనపాప పేట తీరం సామర్లకోట కెనాల్ చొల్లంగి చిన్నకాశీరేవు మున్నగు వాటి వద్ద విగ్రహాల నిమజ్జనం జరిగే ప్రదేశాల్లో ముందస్తుగా పర్యటించి ఇబ్బందులు ఎదురు కాకుండా తగు ఏర్పాట్లను ప్రభుత్వ పరంగా సంభదిత అధికారులు చేపట్టాలని సూచించారు. విగ్రహాల నిమజ్జనం జరిగే సంఖ్య ప్రకారం సరిపడిన క్రేన్ లు ఫ్లడ్ లైట్లు గజఈతగాళ్లు వైద్య అంబులెన్స్ నిర్వాహణ ఎక్కడికక్కడ అందుబాటులో వుంచే ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కు ట్రాఫిక్ నియమాల ఆచరణ కు సహకరించి శబ్ద కాలుష్య డి జే ధ్వనులకు తావివ్వకుండా ప్రశాంతంగా ఉత్సవాలు జరుపు కోవాలని నిర్వాహకులను కోరారు. 3అడుగుల విగ్రహల నిమజ్జనం చేసేందుకు నగరం లోని రెండు వంతెనల నడుమ వినాయక సాగర్ తీరాన్ని అనుమతిస్తూ వన్ టౌన్ జెట్టీ వద్ద చాంబర్ ఆఫ్ కామర్స్ వద్ద సూర్యారావు పేట సముద్ర తీరంతో బాటుగా జిల్లాలోని పలు నిమజ్జనం రేవులను గుర్తించారు. ఎక్కడికక్కడ పటిష్ట ఏర్పాట్లు వుంటాయని పేర్కొన్నారు. నగర గణేశ ఉత్సవ సమితి ప్రతినిధుల సూచనలు సలహాలు ప్రభుత్వం స్వీకరించిందని తదనుగుణంగా ముందస్తు సమీక్ష ఏర్పాట్లు చేస్తున్నదన్నారు. వినాయక సాగర్ లో 14 నుండి 22 వరకు 9రోజులు పాటు కోటి వత్తులతో సమితి ఆధ్వర్యాన గణపతి మహిళా సంఘాలు గంగాహారతి అందించే ఏర్పాటుకు అనుమతించారు. నగర గణేశ ఉత్సవ సమితి అధ్యక్షులు గణపతి పీఠం ఉపాసకులు దూసర్లపూడి రమణరాజు జిల్లా ఆహ్వాన కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు రంభాల వేంకటేశ్వర రావు గణపతి మహిళా సంఘం సిటీ రూరల్ ప్రతినిధులు చామర్తి నాగమణి పితాని లీలావతి నక్కా సత్యసతీష్ సరిపెళ్ల శ్రీరామచంద్రమూర్తి బొలిశెట్టి వెంకట రామకృష్ణ పెండెం సత్యనారాయణ సులేమాన్ చలపతిరావు కవికొండల బీమశంకరం నగర ఉపాధ్యక్షులు చిలుకూరి మనోజ్ కుమార్ కోలాఎల్లారావు తదితరులు పాల్గొన్నారు. నగర గణేశ ఉత్సవ సమితి జిల్లా ఆహ్వాన పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.

# తన రాజకీయ ప్రవేశానికి ఎమ్మెల్యే బలరామకృష్ణ దంపతులు ఆదర్శం... మేడిశెట్టి పద్మశ్రీ..



కోరుకొండ ఆగస్టు 18 (జి.ఎస్.బి వార్త) రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతుల ఆదర్శం, ప్రోత్సాహం తోనే తాను రాజకీయ ప్రవేశం చేస్తున్నానని జనసేన జిల్లా కార్యదర్శి మేడిశెట్టి శివరాం సతీమణి మేడిశెట్టి పద్మశ్రీ అన్నారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ తమ గ్రామం నిడిగట్ల పంచాయితీకి గత 15 సంవత్సరాలుగా ఎన్నికలు నిలిచిపోయాయని గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటి సమస్యల పరిష్కారం కొరకు తాను సర్పంచ్ గా ఎన్నికల బరిలో నిలవడానికి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సహకారంతో ముందుకు వస్తున్నానని ఆమె తెలిపారు. ఎన్నికలు జరగకపోవడంతో ప్రణాళికా సంఘం నిధులు ఆగిపోవడం వల్ల గ్రామంలో సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. గ్రామంలో ఇంటింటికి తాను తిరిగినప్పుడు అనేక సమస్యలను ప్రజలు ప్రస్తావించారని, వాటిని పరిష్కరించాలి అంటే ఎన్నికలు జరగాలి అని పద్మశ్రీ పేర్కొన్నారు. నిడిగట్లకు ఎన్నికలు జరుగుతాయి అన్న విషయం తెలిసిన వెంటనే అనేకమంది తనకు ఫోన్ చేసి అభినందించారని, అలాంటి అవకాశం వస్తే దేవుడి దయ వల్ల, ఎమ్మెల్యే బలరామకృష్ణ దయవలన తాను గ్రామ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. తాను ఎన్నికలలో విజయం సాధిస్తే గ్రామ సమస్యలు పరిష్కారానికి కృషిచేసి మామగారు మేడిశెట్టి సుబ్బారాం పేరు నిలబడతానని గ్రామస్తులకు పద్మశ్రీ హామీ ఇస్తున్నారు.

# ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఎమ్మెల్సీ నాగబాబు నియామకం పట్ల మంత్రి కందుల దుర్గేష్ హర్షం



నిడదవోలు: ఆంధ్రప్రదేశ్‌లో పచ్చదనం పెంపు, అటవీ విస్తీర్ణం, పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ 'ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ గ్రీనింగ్ అండ్ రీఫారెస్టేషన్ ఫర్ ఎకలాజికల్ ఎన్‌రిచ్‌మెంట్ (ఏపీ గ్రీన్)' ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా కేబినెట్ హోదా కల్పిస్తూ ఎమ్మెల్సీ కొణిదెల నాగేంద్రరావు (నాగబాబు) నియామకం పట్ల మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ నాగబాబు నేతృత్వంలో "పచ్చని ఆంధ్రప్రదేశ్ -- ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్" ఆశయ సాధన దిశగా రాష్ట్రం వేగంగా అడుగులు వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఏపీ గ్రీన్ లక్ష్యాలు, కార్యక్రమాల అమలులో వివిధ ప్రభుత్వ శాఖలు, జిల్లా స్థాయి సంస్థల మధ్య సమన్వయం సాధించడంతో వాటి పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం వంటి కీలక బాధ్యతలను ఎమ్మెల్సీ నాగబాబు సమర్థవంతంగా నిర్వహిస్తారని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అటవీ పరిరక్షణ మరియు పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే ఏపీ గ్రీన్ ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించిన నేపథ్యంలో 2047 నాటికి ఈ లక్ష్యాన్ని సమర్థవంతంగా సాధించే దిశగా నూతన చైర్‌పర్సన్ నాయకత్వంలో కార్యాచరణ కొనసాగాలని అభిప్రాయపడ్డారు.

# సెప్టెంబర్ 12 జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

రాజమహేంద్రవరం జిల్లా కోర్టు ఆవరణలో గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ శ్రీ జునైద్ అహ్మద్ మౌలానా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి శ్రీలక్ష్మి యార్లగడ్డ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్, అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ (ఖు=జ) సమావేశాలు సోమవారం నిర్వహించారు. సెప్టెంబర్ 12న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించేందుకు వీలున్న పెండింగ్ సివిల్ కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసుల వివరాలను న్యాయమూర్తులు అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించుకునేందుకు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని, పరిష్కారానికి అనుకూలమైన కేసులను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందజేయాలని సూచించారు. అదేవిధంగా అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ సమావేశంలో విచారణలో ఉన్న ఖైదీల కేసుల దర్యాప్తు, చార్జిషీట్ల దాఖలు అంశాలపై పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. బెయిల్, జామీను పొందే విషయంలో ఖైదీలు ఎదుర్కొంటున్న సమస్యలను సమీక్షించి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు తగిన సిఫార్సులు చేశారు. ఈ సమావేశాల్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, పోలీసు అధికారులు, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, లేబర్ శాఖల అధికారులు, సెంట్రల్ జైలు, ప్రత్యేక జైలు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.




# అరచేతిలో ప్రపంచం..మది దోచే జ్ఞాపకాల బంధీ..

## -- ఫోటోగ్రఫీ రంగానికి 77 ఏళ్ల నేస్తం
## ఆదర్శవంతమైన ఈశ్వర్ స్టూడియో ప్రయాణం
## నేడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం







అన్నవరం, (జి ఎస్ బి వార్త), ఆగష్టు - 18 : వేల భావాలను ఒడిసిపట్టి, తరతరాలకు అందించి, అందరూ ఆస్వాదించే అద్భుతమైన కళ ఛాయాగ్రహణం. సాంకేతిక విప్లవం చేతిలోకి వచ్చాక నేడు ప్రతి ఒక్కరూ ఫొటోగ్రాఫర్‌గా మారుతున్నప్పటికీ, మది దోచే ప్రతి చిత్రాన్నీ బంధించి చిరస్థాయిగా నిలిపే అభిరుచి ఎప్పుడూ ప్రత్యేకమైనదే. సుమారు 167 ఏళ్ల క్రితం ఎంతోమంది చేసిన ప్రయోగాల ఫలితంగా పెద్ద సైజు ముసుగుల ఫిల్మ్ కెమెరాలు అందుబాటులోకి వచ్చాయి. కాలక్రమేణా మార్పులు సంతరించుకుని జేబులో పట్టే స్మార్ట్‌ఫోన్ కెమెరాలు, అత్యాధునిక డిజిటల్ కెమెరాల వరకు పరిణామం చెందాయి. ఫొటోగ్రఫీని వృత్తిగా మార్చుకుని ఎంతోమంది ఉపాధి పొందుతున్నారు. 77 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణం ఈశ్వర్ స్టూడియో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ప్రత్తిపాడు మండల కేంద్రంలో 77 సంవత్సరాల క్రితం సలాది పెరుమాళ్ళ రావు స్థాపించిన 'ఈశ్వర్ స్టూడియో' ప్రత్యేక గుర్తింపు పొందింది. తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన ఈ బాధ్యతలను ప్రస్తుతం ఆయన కుమారుడు సలాది కృష్ణ విజయవంతంగా నిర్వహిస్తున్నారు. నాటి తరం నాటి అరుదైన కెమెరాల నుండి నేటి అత్యాధునిక పరికరాల వరకు ఆయన వద్ద భద్రంగా ఉ న్నాయి. కృష్ణ తీసిన అనేక ఛాయాచిత్రాలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు అవార్డులను తెచ్చిపెట్టాయి. సాంకేతికతతో పాటు నైతిక విలువలు ముఖ్యం కాలానుగుణంగా వచ్చిన మార్పులను అందిపుచ్చుకుంటూ సరికొత్త సంస్కృతి వైపు అడుగులు వేస్తున్నామని సలాది కృష్ణ తెలిపారు. "నేడు స్మార్ట్‌ఫోన్లు అందరికీ అందుబాటులోకి రావడంతో వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ ఫోటోలు తీస్తున్నారు. అయితే, సాంకేతికతను వినియోగించే క్రమంలో నైతిక విలువలను విస్మరించకూడదు. అవాంఛనీయ దృశ్యాలను తీసి ఇబ్బందులు కొనితెచ్చుకోవడమే కాకుండా, మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తించడం సరికాదు. ప్రతి ఒక్కరూ నైతిక విలువల పరిధిలో ఛాయాగ్రహణ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## మమితా బైజు అదిరిపోయే కమ్‌బ్యాక్.. నిన్న విమర్శలు, నేడు ప్రశంసలు!



ఇండ్రస్ట్రీ లో వరస ఫ్లాపులు, దారుణమైన ట్రోలింగ్‌తో సతమతమైన నటి మమితా బైజు చివరికి ఊహించని రేంజ్‌లో కమ్‌బ్యాక్ ఇచ్చారు. సూర్య హీరోగా, వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చి అందరి దృష్టినీ ఆకర్షించారు. ఈ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ, ఫ్యామిలీ ఆడియన్స్‌ను అలరిస్తూ బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధిస్తోంది. ముఖ్యంగా మమిత నటనకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. హాలీవుడ్ సినిమాలకు కొత్త అడ్డాగా తెలుగు రాష్ట్రాలు మలయాళ చిత్రసీమలో బాలనటిగా ప్రయాణం ప్రారంభించి, చిన్న చిన్న పాత్రలు చేస్తూ నటనలో మెరుగులు దిద్దుకున్న మమిత బైజుకి 2024 సంవత్సరం ఒక గొప్ప మైలురాయిగా నిలిచింది. ఆ ఏడాది కథానాయకిగా ఆమె నటించిన 'ప్రేమలు' చిత్రం అనూహ్య విజయాన్ని సాధించి మలయాళంతో పాటు తెలుగు, తమిళ సినీ పరిశ్రమలలో కూడా ఆమెకు విశేష గుర్తింపు తెచ్చిపెట్టింది. ట్రోల్స్ నుంచి తిరుగులేని ప్రశంసల వరకు: తమిళంలో 'రెబెల్' సినిమాతో అడుగుపెట్టిన మమితా బైజుకు తొలిరోజే చేదు అనుభవం ఎదురైంది. ఆ తర్వాత 'డ్యూడ్' చిత్రంతో కొంత ఉపశమనం లభించినా, ధనుష్‌తో చేసిన 'కారా', ఆ తర్వాత వచ్చిన 'జననాయగన్' సినిమాలు తీవ్ర నిరాశను మిగిల్చాయి. ఇక తెలుగు హిట్ 'భగవంత్ కేసరి' రీమేక్‌గా వచ్చిన 'జననాయగన్'లో శ్రీలీల చేసిన పాత్రను మమిత పోషించారు. అయితే ఆ పాత్రకు ఆమె సెట్ అవ్వలేదని, అసలు నటించడమే రాదని సోషల్ మీడియాలో నెటిజన్లు దారుణంగా ట్రోల్ చేశారు. సూర్యతో పోటీపడి మరీ అద్భుత నటన: అయితే ఆ విమర్శలన్నిటికీ మమిత ఇప్పుడు 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాతో సరైన సమాధానం చెప్పారు. ఈ చిత్రంలో సూర్యతో సమానంగా స్క్రీన్ షేర్ చేసుకుంటూ, తన నటనతో సినిమాను ముందుకు నడిపించారని ప్రేక్షకులు కొనియాడుతున్నారు. ఇక సినిమాలో ఆమె పండించిన ఎమోషన్స్, సరదా సన్నివేశాలు ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యాయి. ఇది ఆమె కెరీర్‌లోనే ఉత్తమ నటన అని సినీ విశ్లేషకులు కూడా ప్రశంసిస్తున్నారు. నిన్నటివరకు ఆమె నటనపై అనుమానాలు వ్యక్తం చేసినవారే, ఇప్పుడు ఆమె ఎక్స్‌ప్రెషన్స్ చూసి ఆశ్చర్యపోతున్నారు. ప్రస్తుత జనరేషన్ హీరోయిన్స్ లో మమితా బైజు అత్యుత్తమ నటి అని, కోలీవుడ్‌లో త్వరలోనే అగ్ర కథానాయికగా వెలుగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదని కామెంట్స్ చేస్తున్నారు. ఒకరకంగా విశ్వనాథ్ అండ్ సన్స్ విజయంతో మమిత తన కెరీర్‌కు మళ్లీ బలమైన పునాది వేసుకున్నారు. ఓటమి ఎదురైన చోటే తన ప్రతిభను నిరూపించుకుని నిలబడటం సామాన్యమైన విషయం కాదు. నెగెటివ్ కామెంట్స్ ఎదురైనా కుంగిపోకుండా, సరైన పాత్రను ఎంచుకుని తన నటనతో అందరి నోళ్లు మూయించిన మమితా బైజు ప్రయాణం నిజంగా అభినందనీయం. రాబోయే రోజుల్లో తమిళ పరిశ్రమలో ఆమె ఎలాంటి వైవిధ్యమైన పాత్రలు ఎంచుకుని దూసుకుపోతుందో వేచి చూడాలి.

## ఇరుముడి.. పాజిటివ్ దారిలో స్పీడ్ బ్రేకర్లు?



రవితేజ 'ఇరుముడి' రిలీజ్‌కు ఇంకా నాలుగు రోజులే ఉంది. ఇప్పటివరకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ మాత్రం సినిమాకు మంచి దారినే వేసింది. ముఖ్యంగా ట్రైలర్‌లో రవితేజను రెగ్యులర్ మాస్ క్యారెక్టర్‌కు దూరంగా తండ్రిగా చూపించడం, కూతురు సెంటిమెంట్‌తో పాటు అయ్యప్ప దీక్షను కథలో భాగం చేయడం ఫ్యామిలీ ఆడియన్స్‌లో ఆసక్తి పెంచింది. దీనికి తోడు ఆదివారం జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో 'మల్లెపూల పల్లకి' పాటను కూడా బయటకు తీసుకొచ్చారు. జి.వి.ప్రకాశ్ ఈ పాటకు పాత భక్తి టచ్‌ను అలాగే ఉంచే ప్రయత్నం చేశాడు. రిలీజ్‌కు ముందు చివరి నాలుగు రోజుల్లో ఈ పాట ఎంత వరకు జనాల్లోకి వెళ్తుందో చూడాలి. సినిమా ఫ్యామిలీ, ఎమోషన్ వైపు వెళ్తుందనే ఇమేజ్‌ను మరింత బలంగా తీసుకెళ్లడానికి టీమ్‌కు ఇదొక మంచి ఛాన్స్. అదే ఈవెంట్ నుంచి సినిమాతో సంబంధం లేని రెండు మాటలు ఇప్పుడు ఎక్కువగా తిరుగుతున్నాయి. అజయ్ ఘోష్ రవితేజ గురించి మాట్లాడుతున్న సమయంలో ఉత్సాహంలో ఒక బూతు పదం జారిపోయింది. వెంటనే రవితేజ కూడా దానిపై సరదాగా స్పందించాడు. ఈ క్లిప్ సోషల్ మీడియాలో జెట్ స్పీడ్ లో చక్కర్లు కొట్టేసింది. గంటల పాటు జరిగిన ఈవెంట్‌లో సినిమా గురించి చెప్పిన విషయాల కంటే ఇలాంటి చిన్న వీడియోలకే ఎక్కువ రీచ్ రావడం ఇప్పుడు కొత్తేమీ కాదు.¯ ఇంకో క్లిప్‌లో చిన్నారి నక్షత్రతో రవితేజ సరదాగా మాట్లాడిన విధానం మీద కూడా రెండు రకాల రియాక్షన్స్ కనిపిస్తున్నాయి. ఆయనకు ఆ చిన్నారితో ఉన్న చనువు, సినిమాలో తండ్రీకూతుళ్లుగా ఏర్పడిన బాండింగ్‌ను చూసి ఆ మాటను పెద్దగా తీసుకోవాల్సిన అవసరం లేదని కొందరు ఫ్యాన్స్ అంటున్నారు. మరోవైపు పబ్లిక్ స్టేజ్ మీద చిన్నారిని ఉద్దేశించి అలాంటి పదాలు అవసరమా అని ప్రశ్నించే వాళ్లూ ఉన్నారు. ట్రైలర్‌తో వచ్చిన పాజిటివ్ టాక్, రవితేజ కొత్త క్యారెక్టర్, ఫ్యామిలీ ఎమోషన్ గురించి మాట్లాడాల్సిన టైమ్‌లో ఈ రెండు క్లిప్స్ పక్కదారి పట్టించాయి. అయితే సోషల్ మీడియా కాంట్రవర్సీ కనిపించిన ప్రతిసారీ అది సినిమా బాక్సాఫీస్‌ను ప్రభావితం చేస్తుందని కూడా చెప్పలేం. 'ఇరుముడి'కి అసలు లెక్క థియేటర్‌లోనే తేలుతుంది. ఇప్పటివరకు కంటెంట్ వైపు వచ్చిన బజ్ సినిమాకు ప్లస్. ఈవెంట్‌లో వచ్చిన మాటలు చిన్న స్పీడ్ బ్రేకర్లుగా మారాయా, లేక రెండు రోజుల్లోనే సోషల్ మీడియా నుంచి మాయమైపోతాయా అన్నది చూడాలి.

## విశ్వంభర- వృషకర్మ.. రెండు సినిమాలకు ఒకటే సమస్య!



ఈ మధ్య కాలంలో భారతీయ సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్ కు ప్రాధాన్యత విపరీతంగా పెరిగింది. కథా బలం ఎంత ఉన్నా, ప్రేక్షకుడిని వేరే లోకంలోకి తీసుకెళ్లాలంటే క్వాలిటీ వీఎఫ్ఎక్స్ అత్యంత కీలకంగా మారింది. అయితే ఇదే గ్రాఫిక్స్ పని ప్రస్తుతం భారీ ప్రాజెక్టుల విడుదల తేదీలను ప్రభావితం చేస్తోంది. మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న -విశ్వంభర- చిత్రం విడుదల ఆలస్యానికి నాణ్యమైన వీఎఫ్ఎక్స్ పనులే ప్రధాన కారణమనే ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. అనుకున్న సమయానికి విజువల్స్ క్వాలిటీ సాధించలేకపోవడం వల్ల అవుట్‌పుట్‌లో ఎలాంటి కాంప్రమైజ్ కాకూడదని మేకర్స్ రీ-వర్క్ చేయడం ఈ జాప్యానికి దారితీసింది. ఇప్పుడు ఇదే కారణం అక్కినేని నాగచైతన్య హీరోగా వస్తున్న -వృషకర్మ- సినిమాకు కూడా వర్తిస్తోందని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అత్యున్నత స్థాయి వీఎఫ్ఎక్స్ అవుట్‌పుట్ కోసమే ఈ చిత్రం నిర్మాణం ఆలస్యమవుతోందని.. అందుకే విడుదల తేదీపై స్పష్టత రావడంలో ఆలస్యమైందని వార్తలు వచ్చాయి. అయితే తాజాగా దసరా కానుకగా అక్టోబర్ నెలలోనే థియేటర్లలోకి వచ్చేస్తున్నామని చిత్ర దర్శకుడు క్లారిటీ ఇవ్వడంతో నాగచైతన్య అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వీఎఫ్ఎక్స్ ఆలస్యమైనప్పటికీ దసరా నాటికి పక్కాగా పూర్తి చేసి బాక్సాఫీస్ బరిలో నిలుపుతామని బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ రెండు సినిమాల కథాంశాలు, కాన్సెప్టులు వేటికవే ఎంతో ప్రత్యేకమైనవి. చిరంజీవి -విశ్వంభర- ఒక సోషియో-ఫాంటసీ డ్రామాగా తెరకెక్కుతోంది. పురాణాలు, పవిత్ర శక్తులు, లోకాంతర ప్రయాణాలు వంటి అంశాలను ముడిపెడుతూ ఫాంటసీ ప్రపంచంలో నడిచే కథ ఇది. మరోవైపు నాగచైతన్య నటిస్తున్న -వృషకర్మ- మిస్టీరియస్ అడ్వెంచరస్ థ్రిల్లర్ శైలిలో ఉంటుంది. ఒక రకమైన పురావస్తు శోధన, బయటపడని నిధులు లేదా రహస్యాల వేట చుట్టూ దీని కాన్సెప్ట్ తిరుగుతుందని సమాచారం. రెండూ కూడా మైథాలజీ, ఫాంటసీ ఎలిమెంట్స్‌తో విజువల్ వండర్స్‌గా ఆడియెన్స్‌ను అలరించడానికి సిద్ధమవుతున్నాయి. విజువల్స్‌తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయాల్సిన అవసరం ఉన్నందున... ఈ రెండు చిత్రాల నిర్మాతలు వీఎఫ్ఎక్స్ కోసం భారీ బడ్జెట్‌లను కేటాయించారు. -విశ్వంభర- బడ్జెట్‌లో మూడో వంతు కేవలం గ్రాఫిక్స్ - పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ కోసమే వెచ్చిస్తున్నట్లు సమాచారం. హాలీవుడ్ స్థాయి విజువల్స్ కోసం అంతర్జాతీయ స్థాయి ఎఖీశ స్టూడియోలతో పనిచేస్తున్నారు. -వృషకర్మ- విషయంలోనూ టెక్నికల్ అవుట్‌పుట్ రాజీపడకుండా ఉండటానికి బడ్జెట్‌ను భారీగా సవరించి ప్రపంచస్థాయి వీఎఫ్ఎక్స్ కంపెనీలకు బాధ్యతలు అప్పగించారు. భారీ ప్రాజెక్టులలో నాణ్యత కోసమే ఎక్కువ నిధులు కేటాయిస్తున్నారు. చాశ్రీంశీ =ఝు - ఇరుముడి.. పాజిటివ్ దారిలో స్పీడ్ బ్రేకర్లు? ప్రస్తుత పాన్-ఇండియా ట్రెండ్‌లో కేవలం హడావుడిగా విడుదల చేయడం కంటే నాణ్యమైన సీజీఐ వీఎఫ్ఎక్స్‌తో ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని ఇవ్వడమే అత్యంత ముఖ్యం. అందుకే కొద్దిగా ఆలస్యమైనా పర్వాలేదు కానీ తెరపై గ్రాఫిక్స్ లోపాలు కనిపించకూడదని విశ్వంభర, వృషకర్మ మేకర్స్ భావిస్తున్నారు. ఏది ఏమైనా.. దసరాకు -వృషకర్మ- రానుండగా..-విశ్వంభర- డేట్ కూడా కాస్త అటూ ఇటూగా ప్రకటిస్తారని అందరూ ఎగ్జయిటింగ్ గా వేచి చూస్తున్నారు. టాలీవుడ్‌లో ఈ రెండు చిత్రాలపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.

## ప్రజలకు హాని జరిగితే ప్రభుత్వాలు బ్యాన్ చేయాలి కదా? కింగ్ ఖాన్ ప్రశ్న!



సిగరెట్లు, కోలాలు, పాన్ మసాలాలకు ప్రచారం చేయకూడదని స్టార్లపై ప్రభుత్వాలు బ్యాన్ విధించడం సరైనదేనా? ప్రజలకు హాని కలిగించే ఉత్పత్తులకు ప్రచారం చేసే స్టార్లను బ్యాన్ చేయాలా? లేక ఆ ఉత్పత్తినే బ్యాన్ చేయాలా? ఈ ప్రశ్నకు సమాధానం చాలా సులువు. అసలు ప్రజలకు హాని కలిగించే ఉత్పత్తినే లేకుండా చేసేస్తే, అప్పుడు ఖాన్ లు, కపూర్ లు లేదా ఇంకెవరైనా స్టార్ ప్రచారం చేయరు కదా! అనేది కింగ్ ఖాన్ షారూఖ్ ఖాన్ పాయింట్. ఇప్పుడు పాన్ మసాలా బ్రాండ్ టైటిల్ ని ఉపయోగించి యాలకులు లేదా ఇలాచీకి ప్రచారం చేయడంపై కోర్టు స్టార్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం.. దానిపై బిగ్ డిబేట్ మొదలైపోవడం తెలిసిందే. చాలా కాలం క్రితం కింగ్ ఖాన్ షారూఖ్ నేరుగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజలకు హాని కలిగించే ఉత్పత్తుల నుంచి ప్రభుత్వానికి ఆదాయం పోకూడదు. కానీ మాలాంటి వ్యక్తులకు ఆదాయం రానివ్వకూడదు!! అంటూ షారూఖ్ సూటిగానే నిలదీసారు. సిగరెట్లు, కోలాలతో ప్రజలకు ప్రమాదం ఉంటే వాటిని నిషేధించాలి కదా? అని ఖాన్ ప్రశ్నించారు. అయినా ఇదెక్కడి ద్వంద్వ న్యాయం? ప్రభుత్వానికి అయితే ఒక రూలు.. ప్రజలకు అయితే మరో రూల్! అదెట్టా? అని ప్రశ్నించారు. చాశ్రీంశీ =ఝు - 'స్పిరిట్' లో ప్రభాస్ ఇంట్రోపై భారీ హైప్.. వంగా కొత్త ప్లాన్ ఇదేనా? అసలు హాని కలిగించే ఏ ఉత్పత్తిని ప్రభుత్వం క్షమించకూడదు. నల్లమందు, గంజాయి, ఓపియం వంటి వాటిని నిషేధించినట్టే, ఈ పొగాకు ఉత్పత్తులను కూడా బ్యాన్ చేయాలి. సిగరెట్లకు ధర పెంచినంత మాత్రాన వాటిని కాల్చడం ఆపేసారా? అందువల్ల మొదలునే తుంచేస్తేనే చిగురు అనేది పుట్టదు కదా! మొదలు నరికేసినా చిగుళ్లు పుట్టుకొస్తాయి. అలా కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలనేది షారూఖ్ ఖాన్ సూచన ప్రస్తుతం కొన్ని ట్విట్టర్ థ్రెడ్ లలో పాన్ మసాలా టాపిక్ పై బోలెడంత చర్చ సాగుతోంది. -సరోగేట్- పాన్ మసాలా - పొగాకు ఉత్పత్తులను (చాందీ ఎలైచీ పేరుతో) ప్రమోట్ చేస్తున్న బాలీవుడ్ స్టార్లపై ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యలు చర్చగా మారాయి. నటులు తమ ప్రకటనలను అమాయకపు మౌత్ ఫ్రెష్నర్లుగా సమర్థించుకోవడాన్ని నెటిజన్లు ఎగతాళి చేయడంతో పాటు.. కోట్లాది రూపాయల పారితోషికం తీసుకునే సెలబ్రిటీలకు సామాజిక, నైతిక బాధ్యత ఉండాలని నెటిజనులు సూచిస్తున్నారు. అదే సమయంలో ఉత్పత్తుల అమ్మకాలకు అనుమతినిస్తూ కేవలం ప్రకటనలపైనే ఆంక్షలు విధించడంపై కొందరు ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తుండగా... మరికొందరు ఐఏఎస్ అధికారి తుకారాం ముండే వంటి అధికారుల కఠిన నిర్ణయాలను ప్రశంసిస్తున్నారు. భారతదేశంలో ఉన్న -వినియోగదారుల పరిరక్షణ చట్టం-, -సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ- మార్గదర్శకాల ప్రకారం సరోగేట్ అడ్వర్టైజింగ్ తీవ్రమైన నేరం. పొగాకు లేదా మద్యం బ్రాండ్ల పేర్లను ఉపయోగించి యాలకులు లేదా మినరల్ వాటర్ పేరుతో పరోక్ష ప్రకటనలు ఇవ్వడంపై స్పష్టమైన నిషేధం ఉంది. ప్రజారోగ్యానికి హాని కలిగించే లేదా వినియోగదారులను తప్పుదోవ పట్టించే ఉత్పత్తులను ప్రమోట్ చేస్తే ఎంతటి అగ్ర నటులు, ఇన్‌ఫ్లూయెన్సర్లయినా చట్టపరమైన పర్యవసానాలు అనుభవించాల్సిందేనని ఈ చర్యలు స్పష్టం చేస్తున్నాయి. అయితే సమస్యను మొగ్గలోనే తుంచేయకుండా వృక్షంగా మలిచేది మాత్రం ప్రభుత్వమేనని ఒక సెక్షన్ నెటిజనులు కూడా వాదిస్తున్నారు. పొగాకు ఉత్పత్తులను పండించే దశలోనే ఆపేయాలి. వాటిని పాన్ మసాలాలుగా తయారు చేయడానికి ఆస్కారం లేని చట్టాలు తేవడం ద్వారా ప్రమాదాన్ని అరికట్టాలని పలువురు సూచిస్తున్నారు. పొగాకు ఉత్పత్తులపై పన్ను వసూళ్ల కక్కుర్తితో ప్రభుత్వాలు ప్రజా జీవితాలతో ఆడుకోకూడదని కూడా కొందరు సూచిస్తున్నారు.

## సమంత మరో స్టార్‌కి నో చెప్పిందా?



టాలీవుడ్ - కోలీవుడ్ పరిశ్రమల్లో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకున్న స్టార్ హీరోయిన్ సమంత గురించి ప్రస్తుతం ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో ఓ వార్త చర్చనీయాంశమవుతోంది. అగ్ర నిర్మాణ సంస్థ నిర్మిస్తున్న ఓ ప్రతిష్టాత్మక చిత్రంలో నటించే అవకాశాన్ని సామ్ సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. టాలీవుడ్ కు చెందిన ఓ స్టార్ హీరో సరసన నటించాల్సిన ఈ భారీ ప్రాజెక్ట్‌కు సమంత నో చెప్పడం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఈ ప్రాజెక్ట్ ఇప్పుడే పట్టాలెక్కేది కాదని, సరిగ్గా ఏడాది తర్వాత ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. సుదీర్ఘ కాలం పాటు సెట్స్‌లో ఉండాల్సిన ఈ ప్రాజెక్ట్ షెడ్యూల్స్ ... భవిష్యత్ ప్రణాళికలు తన ప్రస్తుత వ్యక్తిగత, వృత్తిపరమైన ఆలోచనలకు సరిపడకపోవడంతోనే సమంత ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ భారీ బడ్జెట్ చిత్రానికి సామ్ డేట్స్ కేటాయించలేనని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా సమంత సినిమాల ఎంపికలో ఆచితూచి వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా నటనకు ఆస్కారం ఉన్న బలమైన పాత్రలను మాత్రమే ఎంచుకుంటున్నారు. అలాగే సమంత ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకు ప్రాధాన్యతనిస్తూ ప్రాజెక్ట్‌లను అంగీకరిస్తున్నారు. ఏడాది తర్వాత ప్రారంభమయ్యే ఈ ప్రాజెక్ట్ కోసం ఇప్పుడే కమిట్ అయితే ఇతర ప్రణాళికలకు ఆటంకం ఏర్పడుతుందనే ఉద్దేశంతోనే సమంత ఈ ఆఫర్‌ను వదులుకుంటుంది అన్నది మరో వెర్షన్. మరోవైపు అగ్ర నిర్మాణ సంస్థ - స్టార్ హీరో సినిమా కావడంతో సమంత ఈ ఆఫర్‌ను తిరస్కరించడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. సాధారణంగా ఇలాంటి పెద్ద ప్రాజెక్ట్‌లను నటీనటులు వదులుకోవడానికి సాహసించరు. కానీ సమంత మాత్రం తాను తీసుకునే నిర్ణయాలపై ఎంతో స్పష్టతతో ఉంటానని మరోసారి నిరూపించారు. కథలో కొత్తదనం .. పాత్ర ప్రాధాన్యతను బట్టే అడుగులు వేస్తున్నారని ఈ ఘటన ద్వారా స్పష్టమవుతోంది. ప్రస్తుతం సమంత దృష్టిని వెబ్ సిరీస్‌లు, పాన్-ఇండియా ప్రాజెక్ట్‌లు , సొంత ప్రొడక్షన్ వెంచర్లపై ఎక్కువగా కేంద్రీకరిస్తున్నారు. సినిమాల ఎంపికలో సామ్ అనుసరిస్తున్న సెలెక్టివ్ అప్రోచ్ ఆమె కెరీర్‌ను మరింత భిన్నమైన మార్గంలో నడిపిస్తోంది. భారీ ఆఫర్లను సైతం వ్యక్తిగత ప్రాధాన్యతల కోసం పక్కన పెట్టే సమంత తెగింపు ఇండస్ట్రీలో ప్రత్యేక చర్చకు దారితీస్తోంది. సమంత స్టార్ హీరో సినిమాకు నో చెప్పడం వెనుక కారణాలు ఏవైనా? ఆమె నిర్ణయం ట్రేడ్ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చకు తావిచ్చింది. రాబోయే రోజుల్లో సామ్ ఏ తరహా చిత్రాలను ఎంచుకుంటారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఏది ఏమైనా? సమంత కెరీర్‌ను తన నిబంధనల ప్రకారం నడిపించడంలో ఎప్పుడూ ముందుంటార నడంలో ఎలాంటి సందేహం లేదు. అయినా సమంత ప్రస్తుతం సినిమాలన్నింటికంటే మాతృత్వాన్ని ఆస్వదించాలనే సంతోషంలో మునిగి తేలుతున్నారు. ఇటీవలే సామ్ గర్భందాల్చిన నేపథ్యంలో బేబికి జన్మనివ్వడానికి ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తోన్న సంగతి తెలిసిందే.






GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Gold Prices Rise Rs 676 To Rs 1.55 Lakh Per 10 Grams



Gold prices on Monday rose by Rs 676 to Rs 1.55 lakh per 10 grams in futures trade as speculators created fresh positions on a firm spot demand.On the Multi Commodity Exchange, the yellow metal contracts for October delivery traded higher by Rs 676, or 0.44 per cent, at Rs 1,55,182 per 10 grams in a business turnover of 1,111 lots. Fresh positions built up by participants led to a rise in precious metal prices, analysts said. Globally, gold futures increased 0.40 per cent to USD 4,394.01 per ounce in New York.

## Rahul Seeks Accountability over UGC-NET Exam Cancellation by NTA



New Delhi: Congress leader Rahul Gandhi on Monday targeted the Modi government over the UGC-NET re-exam, and demanded that the National Testing Agency's leadership must be held accountable for it.In a post on X, he alleged that "this is no longer an education system. It is an extraction machine". "Modi ji, look at what your NTA has just done. UGC-NET exams for Sociology, English and Commerce were held between 22 and 30 June. Nearly two months later, NTA has cancelled all three because it set faulty papers and repeated old questions," he said. Gandhi said thousands of candidates who prepared for years, filled forms, paid the fees, travelled to distant centres, must now do it all again in September. "NTA makes the mistake but the student serves the sentence," he said. "I said this in Kota, in Dehradun, in Prayagraj, and I will keep saying it - this is no longer an education system. It is an extraction machine. It takes your money, your years, your mental health, and your confidence and returns nothing. Not even a job," the Leader of Opposition in Lok Sabha said.

"NTA still won't answer the real question - were these papers leaked before the exam? "Just like every other arm of the Modi government, NTA never says it's their fault. Just like every other compromised paper, I am absolutely sure there will be no accountability," Gandhi also said. The Congress leader said Dharmendra Pradhan's resignation was the first step, not the last. "NTA's leadership must be held accountable too," he demanded.

"To every student sitting this exam again in September - you are not the problem. PM Modi built a system that cannot run an exam and then blames the students who take it. Your years are being stolen and we will not stop until PM Modi answers for it," Gandhi said in his post. The National Testing Agency (NTA) on Sunday announced the retest for three papers of the UGC-NET June 2026 examination -- English, Commerce and Sociology -- following complaints about several errors in these papers. The English paper will be held on September 9 from 9 am to 12 noon in Shift 1, while the Commerce paper will be conducted the same day from 3 pm to 6 pm in Shift 2. The Sociology paper will be held on September 10 from 9 am to 12 noon in Shift 1. The NTA conducted the UGC-NET June 2026 examination from June 22 to 30 across 87 subjects for the award of Junior Research Fellowship (JRF), eligibility for assistant professor, and admission to PhD programmes. The Congress has been targeting the NTA ever since the NEET examination paper was leaked and the NTA conducted a re-exam.

## Kanwariya Shot Dead On Way To Baba Garibnath Temple In Bihar

A Kanwariya was shot dead in Bihar's Muzaffarpur district while he was on his way to offer water at the Baba Garibnath Temple, police said on Monday.The deceased, identified as Golu Kumar (25), was part of a group of around 60 Kanwariyas. The incident took place near Brahmapur Khakhan village on the Deoria-Jagaria main road when Golu was on his way to offer water at the Baba Garibnath Temple after collecting it from the Narayani (Gandak) river late Sunday evening. Talking to reporters, Sub-Divisional Police Officer (SDPO), Saraiya, Abhijit Kaur, said, "Police reached the spot after receiving the information that a man was dead near Brahmapur Khakhan village late Sunday evening. He was on his way to the Garibnath Temple as part of the Kanwar pilgrimage." "During the inspection of the crime scene, police learnt that he had been involved in a confrontation with someone earlier in the day and had allegedly received a death threat. Police are conducting a technical investigation to identify the perpetrators, and further action will be taken based on the findings of the investigation," the SDPO added.

## Russian Missile Strike Hits ArcelorMittal Plant in Ukraine; 2 Killed, 14 Injured



Russia: Lakshmi Mittal's ArcelorMittal mining and metallurgical complex in Ukraine's Kryvyi Rih was hit by a Russian missile strike overnight. According to reports, two people were killed and 14 workers were injured. Romania, which borders Ukraine, said an F-18 fighter on a NATO air policing mission had shot down a drone that breached ?its airspace during the latest attacks. It did not specify the origin of the drone, which entered from Moldova, but a NATO ?spokesperson said it appeared to be Russian.

Russia struck Ukraine's largest grain export port on the River Danube near the Romanian ?border last week after stepping up attacks on Ukraine in recent weeks. Ukraine has also intensified attacks on Russian targets including oil refineries, and both ?sides have struck commercial vessels in the Black Sea. In the latest attacks since Russia's invasion of Ukraine in February 2022, Russian forces struck Ukraine's biggest steel plant ?overnight in the industrial city of Kryvyi Rih, President Volodymyr Zelenskiy's home town.

At least two people were killed and 14 injured, Ukrainian officials said. "As a result of the attack, key production facilities in the power generation and blast furnace sectors have been damaged, and the plant's production processes have been partially halted," ArcelorMittal Kryvyi Rih (MT.LU),said on ?Telegram. A Russian missile strike on Kyiv early on Sunday caused fires in at least two districts of the capital, Mayor Vitali Klitschko said. The ?city's military administration said three people were injured.

Tymur Tkachenko, the Kyiv region's governor, said three others, including a child, were injured in drone attacks across the region. Drone shot down over Romania Russia's Defence Ministry said it had downed 822 Ukrainian drones throughout the country in the latest attacks. Moscow region Governor Andrei Vorobyov said an 83-year-old man had been killed in what he described as one of the largest Ukrainian drone attacks on the Moscow region since the start of the conflict.

He said several people were also injured in the Podolsk area, and that a warehouse belonging to Russia's largest online retailer, Wildberries, had been ?struck. Video filmed by Reuters after the ?strike on Wildberries' Koledino warehouse ?showed a large plume of smoke over the site, about 45 km (28 miles) south of Moscow. Ukraine has been targeting Wildberries, which it accuses of handling military goods, in recent weeks as part of a wider bid to damage ?Russian economic infrastructure it sees as underpinning Moscow's military campaign. One person was also killed in a drone strike ?on a bus ?near the southern Russian city of Belgorod, the regional governor said. The Belgorod region borders eastern Ukraine. Ukraine's military said it had also hit a missile fuel production facility in Russia's Rostov region overnight. Russia did not immediately comment on the report. In the fourth incident this year in which a drone has strayed ?into its ?territory, the Romanian defence ministry said an F-18 jet that is part of a Spanish NATO contingent ?had shot down a drone over Romania at 5:01 a.m. (0201 GMT). The ministry said that fragments from the destroyed drone appeared to have fallen in an uninhabited area between two villages. ?Russia did not immediately comment on the incident.

## Massive Wildfire Forces Evacuations In Belgium's High Fens



Firefighters battled a massive wildfire in Belgium on Sunday that has burned over 27 square kilometres in the High Fens, the country's largest reserve, forcing nearby residents to evacuate in what media describe as one of the worst-ever wildfires in the country's recent history. About 600 residents in nearby municipalities in Waimes and Butgenbach, in Liege province near the German border, were told to evacuate on August 15 as winds shifted and smoke spread through the area. Authorities also advised tourists to leave, while a nearby gymnasium was opened to receive evacuees.

Liege provincial Governor Herve Jamar, in a statement, said that more than 250 emergency personnel have been deployed, including over 100 Belgian and German firefighters, police and military officers and civil protection staff, helped by firefighting helicopters. Authorities said no homes had been affected as of Sunday morning, though the fire remained close to residential areas and heavy smoke persisted. They urged people to stay away from the fire zone, warning that unnecessary traffic could obstruct emergency vehicles and complicate firefighting operations.

The fire follows weeks of unusually hot and dry weather. The High Fens' mix of heathland and peat bogs has complicated efforts to contain the flames. In the nearby town of Monschau, in Germany, local authorities warned overnight that the fire was about 3 kilometres from the border and said firefighters were on alert. Early Sunday morning, the town website recommended that people in three outlying districts near the border leave the area temporarily because officials couldn't rule out health risks caused by smoke. Belgium was hit by another spell of intense heat this week, with temperatures reaching about 37 C (98.6 F) in parts of the country on Friday.

## Bigg Boss Telugu Season 10 Promo Out: Nagarjuna Promises 10X Surprises and Drama

Bigg Boss Telugu Season 10, hosted by Akkineni Nagarjuna, is all set to hit screens soon. The Coolie and Kubera actor recently unveiled the promo for the upcoming season, highlighting that it will be ten times more surprising than previous seasons. Taking to X, Nagarjuna wrote, "The most-awaited Bigg Boss Season 10 Telugu is coming soon! 10X surprises. 10X drama. 10X challenges. Ee sari aatalo savaal kadhu... aate savaal. (This time, the game itself is the challenge.)"



## Pawan Kalyan Presses Pause on Cinema

Actor-politician Pawan Kalyan is set to stay away from film sets for the rest of 2026 as he focuses on recovering from major shoulder surgery and handling his political responsibilities. The Andhra Pradesh Deputy Chief Minister underwent a three-and-a-half-hour surgery on his right shoulder in July to treat a long-standing rotator cuff injury and an avulsion fracture. He is expected to undergo a second surgery on his left shoulder later this year.

With doctors recommending six to seven months of rehabilitation, Pawan's return to the sets is now likely to happen only in 2027. The health setback has also thrown his film plans off schedule. OG 2, which was expected to begin shooting in September, has been pushed back. Pawan has meanwhile stopped allocating call sheets and hearing new scripts for OG 2. Back to his ministerial duties in AP, Pawan is using medical support and is expected to prioritise governance over films for the rest of 2026. For his fans, however, there could still be something to look forward to. Production houses are reportedly planning promotional glimpses and musical updates around his September 2 birthday to keep the Pawan Kalyan buzz alive during his extended break from shooting.



# మీ పిల్లలకు సింపుల్‌గా ఇంగ్లీష్ నేర్పించే చిట్కాలు



పిల్లలు ఇంగ్లీష్ లో అనర్గళంగా మాట్లాడాలని తల్లిదండ్రులు ఆశ పడుతుంటారు. పైగా ఈ రోజుల్లో పోటీ ఎక్కువైపోయింది. కమ్యూనికేషన్ స్కిల్స్ లేనిదే ఎక్కడా రాణించలేరు. ఈ విషయంలో కాస్త వెనకబడినా ఇబ్బందులు తప్పవు. అందుకే.. ఈ పోటీని తట్టుకుని నిలబడాలంటే తప్పనిసరిగా ఇంగ్లీష్ నేర్చుకోవాల్సిందే. నేర్చుకోవాలి సరే. మరి ఎలా. ఇప్పుడు దీని గురించి కొన్ని చిట్కాలు చెప్పాం. వీటిని సరైన విధంగా పాటిస్తే సులువుగా పిల్లలకు ఇంగ్లీష్ నేర్పించవచ్చు.

స్కూల్ లో ఎంత చెప్పినా సరే..ఇంట్లో కూడా తల్లిదండ్రులు కాస్తో కూస్తో నేర్పిస్తేనే పిల్లలు త్వరగా నేర్చుకుంటారు. తల్లిదండ్రులకు ఇంగ్లీష్ నేర్పించాలనే ఉంటుంది. కానీ..ఎక్కడి నుంచి మొదలు పెట్టాలో అర్థం కాదు. మీకు పర్ఫెక్ట్ గా ఇంగ్లీష్ వచ్చినా రాకపోయినా సరే. మీరు పిల్లలకు ఎలా నేర్పిస్తున్నారనేదే ముఖ్యం. వాళ్లను ఎంత ప్రోత్సహిస్తున్నారు అనేదీ గమనించాలి. మరి ఏం చేస్తే పిల్లలకు త్వరగా ఇంగ్లీష్ వస్తుంది. అందుకోసం తల్లిదండ్రులు ఎలాంటి చిట్కాలు పాటించాలి. ముందుగా చేయాల్సిన పని ఏంటంటే..తప్పనిసరిగా ఇంగ్లీష్ నేర్పించేందుకు రోజూ ఓ టైమ్ పెట్టుకోవాలి. అంటే.. ఫలానా టైమ్ లో పిల్లల్ని పక్కన కూర్చోబెట్టుకుని నేర్పించడం మొదలు పెట్టాలి. అయితే..రోజూ నేర్పించాలన్న తొందరలో గంటల కొద్దీ వాళ్లను అలా కూర్చోబెట్టడం సరికాదు. దీని వల్ల పిల్లలకు ఇంగ్లీష్ అంటేనే విసుగు వచ్చేస్తుంది. అలా కాకుండా ఎంత తక్కువ టైమ్ అయితే అంత తక్కువ సమయంలో నేర్పించాలి. అది కూడా మరీ రెగ్యులర్ గా కాకుండా రోజు తప్పించి రోజు అన్నట్టుగా పెట్టుకుంటే ఇంకా మంచిది. నిజానికి పిల్లలకు ఓ పావుగంట సమయం కేటాయిస్తే సరిపోతుంది. ఆ సమయంలోనే ఇంగ్లీష్ లో బేసిక్స్ అనేవి మొదలు పెట్టాలి. ఆ తరవాత క్రమంగా ఆ సమయాన్ని పెంచుకోవచ్చు. పిల్లలు ఆసక్తిగా వింటున్నప్పుడు పావుగంటను కాస్త అరగంటగా మార్చుకోవాలి.

పిల్లలకు ఎంత సేపూ థియరీ క్లాసులు చెప్తే బోర్ కొట్టేస్తుంది. అందుకే..వాళ్లనూ ఇన్వాల్వ్ చేయాలి. వాళ్లతో చిన్న చిన్న యాక్టివిటీస్ ప్లాన్ చేయాలి. దీని వల్ల పిల్లలు చాలా సౌకర్యంగా ఫీల్ అవుతారు. ఉదాహరణకు రోజూ స్కూల్ నుంచి వచ్చిన తరవాత ఏదైనా ఓ గేమ్ ఆడించండి. ఆ ఆటను ఇంగ్లీష్ తో ముడి పెట్టండి. పదాలు కావచ్చు, అక్షరాలు కావచ్చు, అర్థాలు కావచ్చు. ఏదో ఓ రకంగా వాళ్లతో ఆటలు ఆడిస్తూ చదివిస్తే చాలా త్వరగా అర్థం చేసుకుంటారు. ముఖ్యంగా నిద్రపోయే ముందు ఈ ఆటలు ఆడిస్తే చాలా మంచిది. మెదడు చురుగ్గా ఉంటుంది. అదే సమయంలో ఓ పాజిటివిటీతో వాళ్లు నిద్రపోతారు. మరుసటిరోజుకు హుషారుగా ఉంటారు. ఇంట్లో కాస్తంత స్పేస్ ఉందనుకుంటే ఇంగ్లీష్ నేర్పించేందుకు ప్రత్యేకంగా ఓ చోటు కేటాయించుకోండి. అక్కడ ఇంగ్లీష్ పుస్తకాలు, గేమ్స్ అందుబాటులో ఉంచండి. ఇలా చేస్తే పిల్లలు త్వరగా అట్రాక్ట్ అవుతారు.

పిల్లలకు సరదాగా నేర్పిస్తేనే త్వరగా నేర్చుకుంటారు. బలవంతంగా రుద్దితే అసలు కుదురుగా కూర్చోరు. అందుకే వాళ్లకి తగ్గట్టుగానే మీ టీచింగ్ మెథడ్స్ మార్చుకోవాలి. మెమరీ గేమ్స్, ఫ్లాష్ కార్డ్స్ లాంటివి ప్రయత్నించవచ్చు. నిజానికి ఇప్పుడు మార్కెట్లో రకరకాల గేమ్స్ అందుబాటులో ఉంటున్నాయి. అక్షరాలన్నీ సరైన విధంగా జోడించి పదాలుగా మార్చడం, మొదటి అక్షరం చెప్తే ఆ పదాన్ని గుర్తు పట్టడం లాంటి ఆటలు పిల్లలకు చాలా సులువుగా అర్థమవుతాయి. ఇలా ఆడుతూ పాడుతూ నేర్చుకుంటే పిల్లలు సౌకర్యంగా ఉంటారు. ఇక వీటితో పాటు బోర్డ్ గేమ్స్..అంటే స్నేక్స్ అండ్ లాడర్స్ తో పాటు మరి కొన్ని గేమ్స్ ఆడించాలి. ఇక వర్డ్ గేమ్స్ కూడా ముఖ్యమైనవే. వీలైనంత వరకూ వర్డ్ గేమ్స్ ఆడించడం మంచిది. ఆన్ లైన్ గేమ్స్ కూడా ట్రై చేయవచ్చు. కాకపోతే స్క్రీన్ టైమ్ ఎక్కువవుతుందనుకుంటే మాత్రం మిగతా వాటిని ఎంపిక చేసుకోవాలి.

రోజూ పిల్లలు ఎదుర్కొన్న సిచ్యుయేషన్స్ నుంచి కూడా పిల్లలకు ఇంగ్లీష్ నేర్పించవచ్చు. ఉదాహరణకు ఉదయం నిద్ర లేవగానే బ్రష్ చేసుకోవడం, స్నానం చేయడం, డ్రెసప్ అవడం, స్కూల్ కి వెళ్లడం. ఇవన్నీ రోజూ ఉండేవే. వీటి గురించి ఇంగ్లీష్ లో డిస్కస్ చేయాలి. ఏ కలర్ సాక్స్ అంటే ఇష్టం. బ్లాక్, వైట్ షూస్ లో ఏ కలర్ అంటే ఇష్టం..ఇలా రకరకాల ప్రశ్నలు అడగాలి. వాళ్లతోనే సమాధానాలు చెప్పించాలి. పూర్తి వాక్యం చెప్పే విధంగా ప్రోత్సహించాలి. పిల్లల బెడ్ రూమ్ లో ఉండే బొమ్మలు, ఫర్నిచర్ గురించి చెప్పాలి. వాటిని ఏమంటారు. ఆ పదాలకు అర్థాలేంటి. వాటి స్పెలింగ్స్ ఏంటి అనేది నేర్పించాలి. వీలైతే పిల్లల బెడ్ రూమ్ లో ఓ చిన్న బోర్డ్ పెట్టాలి. ఆ రోజు నేర్పించిన పదాలను బోర్డుపైన రాయాలి. ఇలా చేయడం వల్ల పిల్లలకు గుర్తుండిపోతుంది. పదేపదే వాళ్లు ఆ పదాలను, వాక్యాలను రిపీట్ చేసే విధంగా ప్రోత్సహించాలి. సూపర్ మార్కెట్ కి వెళ్లినప్పుడు సరుకుల లిస్ట్ ఇచ్చి వాటి ఆధారంగా సరుకులు సెలెక్ట్ చేసేలా నేర్పించాలి.

పిల్లలు అంత పర్ఫెక్ట్ గా గ్రామర్ మాట్లాడాలని లేదు. ముందుగా వాళ్లకు ఆ భాషపైన కనీస అవగాహన రావడం ముఖ్యం. అదే సమయంలో పిల్లలకు అసలు మాట్లాడడం రావాలి. ఆ తరవాత వాళ్లే క్రమంగా నేర్చుకుంటారు. తప్పులు చేసి దిద్దుకుంటారు. స్కూల్ గురించి మాట్లాడేప్పుడు, ఇంకేదైనా విషయం వచ్చినప్పుడు గ్రమటికల్ గా ఒకటి రెండు వాక్యాలను పలకాలి. వాటిని పిల్లలకు నేర్పించాలి. ఇలా చిన్న వయసులోనే గ్రామర్ విన్నప్పుడు పిల్లల్లో అదంతా బాగా గుర్తుండిపోతుంది. వాళ్లు కూడా ఆ పదాలను వాడేందుకు ప్రయత్నిస్తారు. ఇలా రోజూ ప్రయత్నిస్తున్నా, మీరూ మాట్లాడుతున్నా పిల్లలు చాలా త్వరగా నేర్చుకుంటారు. ఎలాంటి తడబాటు లేకుండా మాట్లాడగలుగుతారు.



## 'పీపుల్ పారడైజ్'గా కాకినాడను తీర్చిదిద్దుతాం

### కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ




కాకినాడ:(జిఎస్ బి వార్త) కాకినాడ నగరాన్ని మరింత సుందరంగా, పచ్చదనంతో కూడిన నగరంగా తీర్చిదిద్ది 'పీపుల్ పారడైజ్'గా మార్చేందుకు ప్రణాళికాబద్ధంగా విస్తృత ప్లాంటేషన్, బ్యూటిఫికేషన్ కార్యక్రమాలను చేపడుతున్నామని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. ప్రజలు, దాతలు, సంస్థలు, పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములై నగర సుందరీకరణకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. కొండయ్య పాలెం జంక్షన్ నుంచి సుమారు 1.5 కిలోమీటర్ల మేర రహదారి ప్రాంతాన్ని ప్రత్యేక గ్రీన్ స్ట్రెచ్ గా అభివృద్ధి చేసేందుకు చేపట్టిన ప్లాంటేషన్ కార్యక్రమంలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో డివైడర్లు, రహదారుల పక్కన ఉన్న ఖాళీ ప్రదేశాలు పచ్చదనం లేకుండా కనిపించేవని, ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో పెద్దఎత్తున మొక్కలు నాటి బ్యూటిఫికేషన్ చేపడుతున్నామని తెలిపారు. మొక్కలు నాటడం వల్ల నగరంలో పచ్చదనం పెరగడంతో పాటు స్వచ్ఛమైన ప్రాణవాయువు అందుతుందని, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భూగర్భ జలాల వృద్ధికి కూడా మొక్కలు దోహదపడతాయని వివరించారు.

"ఒకప్పుడు కాకినాడను 'పెన్షనర్స్ పారడైజ్'గా పిలిచేవారు. ఇప్పుడు కాకినాడను 'పీపుల్ పారడైజ్'గా మార్చాలన్నదే మా సంకల్పం. ఇందుకోసం ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలి" అని కమిషనర్ సత్యనారాయణ అన్నారు. సీఎస్ఆర్ సహకారంతో ప్రత్యేక గ్రీన్ స్ట్రెచ్ కమిషనర్ సూచనలు, ప్రోత్సాహంతో పలు సంస్థలు నగర సుందరీకరణలో భాగస్వాములు కావడానికి ముందుకు వస్తున్నాయని అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ తెలిపారు. నగరంలోని మరిన్ని ప్రాంతాల్లోనూ ఇదే తరహాలో పచ్చదనం పెంచేందుకు సంస్థలు, దాతలు ముందుకు రావాలని కోరారు. "నీవు ఒక మొక్క నాటుదాం.. నేను ఒక మొక్క నాటుదాం.. మనిద్దరం కలిసి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే సందేశంతో ప్రజలందరూ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ ఏ.డీ. శ్రీనివాసరావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా విద్యుత్ నగర్ లో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు--- కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ



కాకినాడ(జిఎస్ బి వార్త) : శ్రీ దుర్గా విద్యుత్ నగర్ కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాలనీలో పర్యటించిన ఆయన కాలనీ అధ్యక్షుడు, కార్యదర్శి, స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.

కాలనీలో గతంలో నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థలో కొన్ని ప్రాంతాల్లో డ్రైన్లు చిన్నవిగా మారడం, మ్యాన్‌హోల్స్ దెబ్బతినడం, నీటి ప్రవాహానికి ఇబ్బందులు ఏర్పడుతున్న విషయాన్ని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. , అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులకు కమిషనర్ సత్యనారాయణ ఆదేశించారు. రోడ్డు పక్కన దెబ్బతిన్న మ్యాన్‌హోల్‌ను కూడా వెంటనే మరమ్మతు చేయాలని డీఈని ఆదేశించారు. కాలనీలో స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా, ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించి పోలీసు శాఖ నుంచి అవసరమైన అనుమతి, సర్టిఫికేషన్ తీసుకుని చర్యలు చేపట్టాలని డీఈని ఆదేశించారు. .కాలనీలోని పార్కు నిర్వహణపై కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు. పార్కులో చక్కటి మొక్కల పెంపకం, ఆలయ నిర్మాణం, జ్ఞాన కేంద్రం వంటి ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. ఇతర కాలనీలు కూడా దుర్గా విద్యుత్ నగర్‌ను ఆదర్శంగా తీసుకుని పార్కులను అభివృద్ధి చేసి, పరిశుభ్రంగా నిర్వహించాలని సూచించారు. పార్కు నిర్వహణ సిబ్బందికి సంబంధించిన వేతనాల ప్రక్రియను కూడా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.కాలనీలో తాగునీటి సమస్య లేదని, నీటి నాణ్యతను పరీక్షించినట్లు అధికారులు తెలిపారు. ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ సూచించారు. ఖాళీ స్థలాల్లో చెత్త, పిచ్చిమొక్కలు పేరుకుపోవడం వల్ల దోమలు, ఇతర సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఇప్పటికే యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నామని, నోటీసుల అనంతరం కూడా శుభ్రం చేయకపోతే నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శుభ్రపరిచి, అయ్యే ఖర్చుతో పాటు నిబంధనల ప్రకారం జరిమానా వసూలు చేస్తామని హెచ్చరించారు.. నగరాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు. కాలనీ అధ్యక్షుడు, కార్యదర్శి, స్థానిక ప్రజలు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృద్వి చరణ్, డిఈలు లక్ష్మీనారాయణ, ఫణీంద్ర, లక్ష్మి, టిపిఎస్ రామ్మోహన్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధం కావాలి..

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

కాకినాడ, ఆగస్టు18:(జిఎస్ బి వార్త) : జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్ .హరేంధిర ప్రసాద్ అధికారులు ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పరిషత్, పంచాయతీ శాఖల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో స్థానిక సంస్థల నిర్వహణకు అధికారులు సమాయత్తం కావాలన్నారు. పంచాయతీ ఎన్నికలతో పాటు జెడ్పీటీసీ, ఎంపీటీసీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల ను నేటి నుంచి ఈనెల 22 వరకు ఇంటింటా తనిఖీ చేసి, తుది జాబితాను సెప్టెంబర్ 07 ప్రచురించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి ఆగస్టు 31 నాటికి జాబితా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పంచాయతీ ఎన్నికలతో పాటు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలు పరిశీలించాలన్నారు. ఆగస్టు 22 నాటికిఎంపీటీసీ, జెడ్పీటీసీ జాబితా ను ప్రచురించాలని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని తుని,పెద్దాపురం,సామర్ల కోట,గొల్లప్రోలు,ఏలేశ్వరం మున్సిపాలిటీలలో వార్డులు వారీ గా సెప్టెంబర్ 03న డ్రాఫ్ట్ ఓటర్లు జాబితాను ప్రచురించాలన్నారు. ఈ ఎన్నికల నిర్వహణకు అవసరమైన గెజిట్ నోటిఫికేషన్ వారంలోపు విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ పనులు అన్నింటిని సజావుగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయం తో పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో లక్ష్మణరావు,డి పి ఓ వి.రవికుమార్, పెద్దాపురం,సామర్లకోట, గొల్లప్రోలు,ఏలేశ్వరం మున్సిపల్ కమిషనర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యత్వాలను విస్తృతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి




రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ హాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తూర్పుగోదావరి జిల్లా విభాగం వార్షిక సర్వసభ్య సమావేశం సొసైటీ ప్రెసిడెంట్ జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా రెడ్ క్రాస్ విభాగం ప్రస్తుతం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను, 2026-27లో చేపట్టవలసిన వార్షిక కార్యచరణ ప్రణాళికలను, గోదావరి పుష్కరాల సందర్భంగా సేవలందించేందుకు యూత్ రెడ్ క్రాస్, జూనియర్ రెడ్ క్రాస్ విభాగాలను సంసిద్ధం చేయడం తదితర అంశాలను సమీక్షించారు. తొలుత రెడ్ క్రాస్ సోసైటీ జిల్లా విభాగం చైర్మన్ డాక్టర్ జి.తరుణ్ సొసైటీ ద్వారా జిల్లాలో చేపడుతున్న డి అడిక్షన్ సెంటర్, యోగా శిక్షణ, ఉమెన్ ఎంపవర్మెంట్ కార్యక్రమాలు వివరించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా పిల్లలకు హెల్త్, డెంటల్ క్యాంపుల నిర్వహణకు నిర్ణయించామని తెలియజేశారు. వైస్ చైర్మన్ కెవి రమణ జిల్లా రెడ్ క్రాస్ విభాగం ద్వారా గత సంవత్సరం 39 శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి 1290 మందికి ఫస్ట్ ఎయిడ్, సి పి ఆర్ అంశాలలో శిక్షణ ఇచ్చామని తెలియజేశారు. ఉమెన్ ఎంపవర్మెంట్ కార్యక్రమాలు కింద 53 మంది మహిళలకు మూడు నెలల కుట్టు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని ట్రెజరర్ జి.మహాలక్ష్మి తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటీ విభాగం 2026-27 వార్షిక కార్యాచరణ ప్రణాళిక పై చర్చిస్తూ, జిల్లా ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ బడుగు బలహీన వర్గాలకు మెరుగైన వైద్య, సామాజిక సేవలను అందించడమే లక్ష్యంగా సర్వ సభ్య సమావేశం పలు కీలక నిర్ణయాలు చేసింది. ఈ ఏడాది ప్రధానంగా వైద్య సేవలను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. ఇందులో భాగంగా జిల్లాలో కొత్తగా బ్లడ్ స్టోరేజ్ సెంటర్, బ్లడ్ బ్యాంక్, కార్నియా కలెక్షన్ సెంటర్ ల ఏర్పాటుకు ఆమె ఆమోదం తెలిపి, వాటికి అంచనాలు సిద్దం చేయాలని కార్యవర్గ సభ్యులను కోరారు. అలాగే, జిల్లావ్యాప్తంగా విస్తృతంగా రక్తదాన శిబిరాలను నిర్వహించాలని, ఎస్సీ, ఎస్టీ ప్రాంతాలు, మారుమూల గ్రామాల ప్రజల కోసం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. వీటికితో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కోసం కంటి వైద్య శిబిరాలను కూడా నిర్వహించాలని కోరారు. రెడ్‌క్రాస్ కార్యకలాపాలను కేవలం జిల్లా కేంద్రానికే పరిమితం చేయకుండా, అన్ని మండలాలకు ఈ సేవలను విస్తరించాలన్నారు. ఇందులో భాగంగా నిడదవోలు, సీతానగరం రెడ్‌క్రాస్ ఉప-శాఖలకు అదనంగా మరిన్ని ఉపశాఖలను ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే నిర్వహిస్తున్న రెడ్‌క్రాస్ కార్యకలాపాలను జిల్లాలో మరింత ముమ్మరంగా నిర్వహించనున్నారు. జిల్లాలోని అన్ని కళాశాలను సమావేశపరిచి యూత్, జూనియర్ రెడ్ క్రాస్ విభాగాలను విస్తృతం చేయడంతో పాటు సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేలా చైతన్యపరచాలన్నారు. రానున్న గోదావరి పుష్కరాల సందర్భంగా యాత్రికులకు రూట్ గైడన్స్, క్యూలైన్ల నిర్వహణ వంటి వాలంటీరు సేవలందించేందుకు సంసిద్ధం చేయాలన్నారు. రెడ్ క్రాస్ అంబులెన్స్ ను వినియోగంలో తెచ్చేందుకు డ్రైవర్ జిజిహెచ్ నుండి డ్రైవర్ ని కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో యూత్ రెడ్ క్రాస్ ఎన్రోల్మెంట్ లో ఉత్తమంగా నిలిచిన మూడు కళాశాలు గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్, రాజమండ్రి, ఆదిత్య డిగ్రీ కాలేజ్ రాజమండ్రి, ఎస్ కే వి టి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లకు, జూనియర్ రెడ్ క్రాస్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో ఉత్తమంగా నిలిచిన మూడు కళాశాలలు తిరుమల కాలేజ్ కాతేరు, శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ రాజమండ్రి లకు జిల్లా కలెక్టర్ ప్రసంశా పత్రాలు అందజేసి అభినందించారు. అలాగే యూత్ రెడ్ క్రాస్ కార్యక్రమాల్లో ఉత్తమంగా నిలిచిన ఆర్ట్స్ కాలేజ్ రాజమండ్రి, ఆదిత్య జూనియర్ కాలేజ్, ఎస్ కే వి టి కాలేజీ లకు జూనియర్ రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలలో ఉత్తమంగా నిలిచిన గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ రాజమండ్రి, ఎస్ కే వి టి గవర్నమెంట్ కాలేజీ రాజమండ్రి, గవర్నమెంట్ హై స్కూల్ రాజమండ్రి లకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జె. మేఘా స్వరూప్, డిఆర్ఓ ఎస్. భాస్కర రెడ్డి, డీఎంహెచ్వో డాక్టర్ కోమలి, రెడ్ క్రాస్ జిల్లా విభాగం మేనేజ్మెంట్ కమిటీ మెంబర్లు డాక్టర్ జె. సురేష్, బళ్ల శ్రీనివాస్, బోను రామకృష్ణ, డాక్టర్ బేగ్, నిడదవోలు సబ్ బ్రాంచ్ సభ్యులు బండి వెంకటేశ్వర్లు, సీతానగరం సబ్ బ్రాంచ్ సభ్యులు డాక్టర్ ఎస్ రమేష్ బాబు,ఆర్ట్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ మెంబర్ సొంత లక్ష్మి వై ఆర్ సి కోఆర్డినేటర్ జి రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ని నో ప్రభావంతో వరిసాగు కాకపోయిన భూములలో ప్రత్యామ్నాయ పంటలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేశీధిర ప్రసాద్



కాకినాడ,ఆగస్టు 18:(జిఎస్ బి వార్త) : కాకినాడ జిల్లా లో? సాగు చేపట్టిన ప్రతి ఒక్క రైతు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా ఈ-క్రాప్ బుకింగ్, పంటల బీమా వర్తింపు ప్రక్రియ లను వేగవంతం చేసి రైతులకు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచివివిధ మండలాల వ్యవసాయ అధికారుల తో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్ లో సాగునీటి సరఫరా, పంటలభీమా వర్తింపు ఈ క్రాప్ బుకింగ్,ఎరువులపంపిణీ తదితర అంశాలపై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు.

ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఏలేరు జలాశయం ఆయకట్టు కింద సాగునీటిని వంతుల వారీ గా (రోటేషన్ పద్ధతిలో) చివరి ఆయకట్టు వరకు సమృద్ధి గా అందించాలన్నారు.. జిల్లా వ్యాప్తంగా ఉన్న 2,33,000 ఎకరాల ఆయకట్టు లో ఇప్పటి వరకు 1,61,000 ఎకరాల్లో (69 శాతం)వరిసాగుపూర్తయిందన్నారు. ఈ- క్రాప్ బుకింగ్ నమోదు ప్రక్రియ 50 శాతం పూర్తయి నందున, మిగిలిన భూముల్లో నమోదు వేగ వంతం చేసి ఏయే పంటల సాగుకు అవకాశాలుఉన్నాయో నిర్ధారించి ఆ దిశగా రైతులను అధికారులు ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించాలన్నారు. మైనర్ ఇరిగేషన్ చెరువుల కింద సాగు వివరాలను రైతు సేవా కేంద్రాల వారీగా సమర్పించాలన్నారు. నీటి కొరత వల్ల సాగు కాని భూముల్లో ప్రత్యామ్నాయం గా పప్పుధాన్యాలు, పి.ఎమ్.డి.ఎస్ అంతర పంటలు లేదా పశుగ్రాసం సాగు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు... భూసారాన్ని కాపాడుకోవడానికి వ్యవసాయ శాస్త్రవేత్తల సిఫార్సుల మేరకే రసాయన ఎరువులను వాడాలన్నారు కొన్ని మండలాల్లో యూరియా 120 శాతం,డి.ఎ.పి 150 శాతం అధికంగా ఉపయోగిస్తున్నట్లు నివేదికలు తెలుపుతున్నందున,రసాయన ఎరువుల వాడకంలో సమతుల్యత పాటించేలా రైతులను చైతన్య పరచాలన్నారు.నిర్దేశిత యాప్ ద్వారా యూరియా, డి.ఎ.పిలను సమపాళ్లలోపంపిణీచేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్,వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సంబంధిత మం డల అధికారులు పాల్గొన్నారు.

## 25వ వార్డులో పేదలకు ఉచిత వైద్య శిబిరం

### -స్ఫూర్తి ఫౌండేషన్.. కె ఎస్ ఆర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ

### - ఎముకల బలపరీక్షలు న్యూరోపతి పరీక్షలు ఇతర వైద్య సేవలు

- రాజమహేంద్రవరం, ఆగస్టు 18:స్థానిక 25వ వార్డులో స్ఫూర్తి ఫౌండేషన్ కె ఎస్ ఆర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎముకల బల నిర్ధారణ పరీక్షలు, బీపీ, షుగర్, న్యూరోపతి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరాన్ని మాజీ కార్పొరేటర్ కార్పొరేటర్ కురగంటి ఈశ్వరి ప్రారంభించారు. వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్ కొమ్మ సుస్మిత మాట్లాడుతూ ఎముకల బలపరీక్షల వలన ముందుగానే బలహీనతను గుర్తించి అవసరమైన క్యాల్షియం, విటమిన్ డి అందించడం ద్వారా వృద్ధాప్యంలో ఎముకల సమస్యలను నివారించుకోవచ్చు అన్నారు. 45 సంవత్సరాల పైబడిన మహిళలు, 50 సంవత్సరాలు దాటిన పురుషులు తప్పనిసరిగా ఎముకల బలపరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు అలాగే మెడ నొప్పి, కీళ్ల నొప్పులు అవసరమైన వారు పరీక్షలు చేయించుకొని క్యాల్షియం లోపం ఉంటే తగిన మందులు తీసుకోవాలన్నారు. డాక్టర్ కొమ్మ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎముకల బలానికి అవసరమైన గుడ్లు, పాలు, పెరుగు, పన్నీరు, చోడి పిండి, నువ్వులు, బాదం, వేరుశనగలు వంటి ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని అలాగే ఆకుకూరలు ఆహారంలో ప్రతిరోజు ఉండేలా చూసుకోవాలన్నారు తప్పనిసరిగా 20 నిమిషాల పాటు సూర్యరశ్మి తగిలేలా ఉంటే విటమిన్ డి దొరుకుతుందన్నారు. స్ఫూర్తి ఫౌండేషన్ స్థాపకులు కురగంటి సతీష్, కె ఎస్ ఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ కొమ్మ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లం ఆనంద్ కుమార్,గుణపర్తి శివ,కాలెపు సత్యసాయి, పెరుమాళ్ళ పవన్ కుమార్, చిన్న, కొల్ల బాలసుబ్రమణ్యం, రమణకుమారి, కర్రి కాశీ ముత్యాల శ్రీనివాస్, మహాలక్ష్మి, ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

